


# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 53 వెల : 4 పేజిలు : 08 సోమవారం 22 - 06 - 2026


## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!



- ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు
- రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల
- తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు
- యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

**వార్త వేకువ ,ముంబై , జూన్ 21 :** రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ, ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.తీవ్ర జ్వరం, - మిగతా 2 లో

## ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

- నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని వెయిటింగ్
- నీట్ విద్యార్థుల కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయిన ప్రధాని మోదీ
- ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- పరీక్ష ప్రారంభమయ్యాకే తన నివాసానికి బయలుదేరిన వైనం



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 21 :** ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటుకున్నారు. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు. ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు.వివరాల్లోకి వెళితే, 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆదివారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా తన అధికారిక నివాసానికి వెళ్లాల్సి ఉంది.అయితే, మధ్యాహ్నం 2 గంటలకు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ప్రారంభం కానుండటంతో, తన కాన్వాయ్ కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయి విద్యార్థులు ఇబ్బంది పడతారని ప్రధాని భావించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ఆయన విమానాశ్రయం నుంచి బయటకు రాకుండా అక్కడే వేచి ఉండాలని నిర్ణయించుకున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత, అంటే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే ఆయన తన నివాసానికి బయలుదేరారు.మరోవైపు, దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా విద్యార్థులు కట్టుదిట్టమైన భద్రత నడుమ నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. - మిగతా 2 లో

## తమిళనాడులో ఘోర ప్రమాదం

- అమ్మోనియా వాయువు లీకై ఏడుగురి మృతి
- తమిళనాడు సీఫుడ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్
- 74 మందికి పైగా తీవ్ర అస్వస్థత, పలువురి పరిస్థితి విషమం
- యూనిట్‌లో వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే ప్రమాదం

**వార్త వేకువ ,చెన్నై, జూన్ 21 :** తమిళనాడులో ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. తిరువళ్లూరు జిల్లాలోని ఓ ప్రైవేట్ సీఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో - మిగతా 2 లో



## నీట్ విద్యార్థులు ఉచిత బస్సు సౌకర్యం వినియోగించుకోవడం ఆనందంగా ఉంది

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రీ-నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం
- వేలాది మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని మంత్రి వెల్లడి
- ఇది విద్యార్థుల సంక్షేమానికి నిదర్శనమన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకున్న నిర్ణయమని ప్రశంస



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 21 :** జరిగిన రీ-నీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వేలాది మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా విద్యార్థులు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. నీట్ విద్యార్థులు ఉచిత ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా పాలనలో భాగంగా విద్యార్థుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## 'నీట్'గా నో చెప్పిన అధికారులు




- ఒక్క నిమిషం ఆలస్యం
- నీట్ పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన పలువురు విద్యార్థులు
- పరీక్షా కేంద్రానికి సమయానికి రాకపోవడంతో వెనక్కి పంపిన అధికారులు
- తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు, తల్లిదండ్రులు



## కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

- రైల్వే మంత్రితో భేటీకి ఏర్పాట్లు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి
- అధికారులు, పత్రాలతో సమావేశానికి హాజరవుతానని వెల్లడి
- జూన్ 22, 23 తేదీల్లో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న ముఖ్యమంత్రి

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 21 :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ - మిగతా 2 లో



## సీఎం చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి

- షర్మిల డిమాండ్
- అన్నదాత సుఖీభవ పథకంపై ఏపీ ప్రభుత్వాన్ని విమర్శించిన వైఎస్ షర్మిల
- మూడో ఏడాదీ రైతులకు పాక్షికంగానే నిధులు విడుదల చేశారని ఆరోపణ
- 60 లక్షల మంది అర్హులుంటే 46 లక్షల మందికే సాయం అందిందని వ్యాఖ్య

**వార్త వేకువ , అమరావతి, జూన్ 21 :** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు.రాష్ట్ర - మిగతా 2 లో

## అమరావతి మీదుగానే బుల్లెట్ రైలు




- పాత ప్రతిపాదనకే రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు
- హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్‌లో పాత ప్రతిపాదనకే ప్రభుత్వం మొగ్గు
- కొత్త విమానాశ్రయం సమీపం నుంచి ఎలైన్‌మెంట్ ప్రతిపాదన వెనక్కి
- తిరుపతి-చిత్తూరు లింక్ కారిడార్ డీపీఆర్ తయారీకి అనుమతి

**వార్త వేకువ , అమరావతి, జూన్ 21 :** హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్‌లో పాత ప్రతిపాదనకే ఏపీ ప్రభుత్వం మొగ్గుచూపుతోంది. కొత్త విమానాశ్రయం సమీపం - మిగతా 2 లో

## ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- యోగాపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- విజయవాడలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల ఏర్పాటు చేస్తామన్న సీఎం
- వచ్చే ఏడాది తిరుపతిలో యోగా దినోత్సవం నిర్వహిస్తామని ప్రకటన
- ఆధ్యాత్మికత, యోగాతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధ్యమన్న సీఎం



**వార్త వేకువ , అమరావతి, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. యోగా గురువు రామ్‌దేవ్ బాబాతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ యోగాను చేరవేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని చంద్రబాబు ప్రకటించారు. యోగా కార్యక్రమాల పర్యవేక్షణ కోసం జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, 'యోగాంధ్ర' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రామాణిక యోగా పద్ధతులను రూపొందించేందుకు నిపుణులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.యోగాకు ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో గుర్తింపు తీసుకువచ్చిన - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆంక్షల చట్రంలో సిరప్‌లు

ఎంతో జాప్యం జరిగాక భారత ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది. దగ్గుకు వాడే సిరప్‌లు ఇకపై వైద్యుల చీటి లేకుండా అమ్మరాదని ఔషధ దుకాణాలపై ఆంక్షలు తీసుకొస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 9నే వెలువడిన ఆ నోటిఫికేషన్ మంగళవారం వెలుగులోకొచ్చింది. విదేశాలతో పోలిస్తే మన వైద్య ఆరోగ్యరంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత చాలా ఎక్కువ. పట్టణాలు, నగరాల్లో ఈ సమస్య లేదు. గ్రామాల్లోనైనా, పట్టణాల్లోనైనా ఔషధ దుకాణాల కొరత మాత్రం ఉండదు. ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి ఔషధాలైనా విక్రయించే అలవాటు కూడా ఎక్కువే. ఈ వెసులుబాటు ఎంత వరకూ వచ్చిందంటే చిన్న చిన్న సమస్యలకు వైద్యుల్ని ఆశ్రయించటంకన్నా మందుల దుకాణంలో సమస్య చెబితే సరిపోతుందన్న అభిప్రాయం సామాన్య జనంలో స్థిరపడింది. పేదరికంవల్ల వైద్యుల దగ్గరకెళ్లే స్థోమత లేకపోవటం కూడా ఇందుకొక కారణం. విదేశాల్లో కేవలం కొన్ని రకాల విటమిన్ మాత్రలు, జలుబు మందులు మాత్రమే చీటి లేకుండా లభిస్తాయి. యాంటీ బయోటిక్స్, కొన్ని ఇతర ఔషధాలు కావాలంటే ప్రిస్క్రిప్షన్ ఉండాలి. అది కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అయి ఉంటేనే విక్రయిస్తారు. ఇక దగ్గు మందు విషయానికొస్తే మనకు అంతర్జాతీయంగా చాలా చెడ్డపేరొచ్చింది. 2022లో పశ్చిమాఫ్రికా దేశమైన గాంబియాలో మన దేశంనుంచి దిగుమతైన దగ్గుమందు సేవించి 70 మంది చిన్నారులు మరణించారు. వీరిలో దాదాపు అందరూ మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతిన్నవారే. అదే సంవత్సరం ఉజ్బెకిస్తాన్‌లో కూడా ఈ కారణంగానే మరో 18 మంది పిల్లలు చనిపోయారు. అటుతర్వాత ఇండోనేసియా, మార్షల్ ఐలాండ్స్ వంటిచోట్ల భారతీయ దగ్గు మందుల నాణ్యతపై ప్రభుత్వాలు హెచ్చరికలు జారీచేశాయి. మన దేశంలోనూ సమస్యలు తలెత్తిన ఉదంతాలున్నాయి. నిరుడు అక్టో బర్‌లో మధ్యప్రదేశ్‌లో దగ్గుమందు వాడకంవల్లే 22 మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పో యారు. ఆ సిరప్‌లో డై ఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ) అనే విషపూరిత పారిశ్రామిక ద్రావకం 45 శాతం ఉన్నట్టు తేలింది. వాస్తవానికి ఆ మందులో అనుమతించదగ్గ పరిమితి కేవలం 0.1 శాతం మాత్రమే. అంటే పరిమితికి మించి వందల రెట్లు ఎక్కువుందన్న మాట! మన ఔషధరంగ నియంత్రణ వ్యవస్థలు పకడ్బందీగా లేవన్న విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. మార్కెట్ రీసెర్చ్ ఫ్యూచర్(ఎంఆర్ఎఫ్) నివేదిక ప్రకారం 2024లో దగ్గు మందుల మార్కెట్ విలువ దాదాపు 27 కోట్ల డాలర్లు కాగా, అది యేటా 9.9 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా వేశారు. 2035 నాటికి ఇది మూడురెట్లు పెరుగుతుందని చెబుతున్నారు. కొత్త ఔషధాల తయారీ, దిగుమతులు, క్లినికల్ పరీక్షలు, ప్రమా ణాల రూపకల్పన కోసం మనకు కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఉంది. దీనికింద ఆరు జోనల్ కార్యాలయాలు, సబ్ జోనల్ కార్యాల యాలు, వీటికి అనుబంధంగా డ్రగ్ టెస్టింగ్ లాబొరేటరీలు ఉన్నాయి. ఇవిగాక రాష్ట్రాల స్థాయిలో ఔషధ నియంత్రణలున్నాయి. ఇన్ని రకాల వ్యవస్థలు ఉన్నా నాసిరకం మందులు మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి వైద్యసలహా లేకుండానే దుకాణదారుల దగ్గర లభ్యమవుతున్నాయంటే మనం ఎంత ప్రమాదకర స్థితిలో ఉన్నామో అర్థమవుతుంది. ఇదంతా కేంద్ర, రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం సరిగా లేకపోవటం వల్లనేనని చెబుతారు. మన దేశంలో 1,100 దగ్గుమందు ఉత్పాదక సంస్థలుండగా, తనిఖీ చేసిన 90 శాతం సంస్థల్లో నిబంధనలు ఉల్లంఘనలు కనబడ్డాయనీ, వాటిపై చర్యలు తీసుకుంటు న్నామనీ ఇటీవల డీసీజీఐ రాజీవ్ రఘువంశీ చెప్పారు. దగ్గు మందు మాత్రమే కాదు... యాంటీ బయోటిక్స్, నొప్పి నివారణ మాత్రలు, గర్భస్రావ మాత్రలు, నిద్ర మాత్రలు వగైరాల విషయంలోనూ నియంత్రణలు అవసరం. వైద్యుల సలహా లేకుండా వాడటంవల్ల పౌరుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. ఆ సంగతి గ్రహించేలోగానే పరిస్థితి చేయిదాటుతోంది. గర్భస్రావ మాత్రలైతే మహిళల ప్రాణాలు తీస్తున్నాయి. కనుక మొత్తంగా ఔషధ రంగ వ్యవస్థను ప్రక్షాళన చేయటం అత్యవసరం.

## అమరావతి మీదుగానే బుల్లెట్ రైలు




**మొదటిపేజీ తరువాయి -** నుంచి ఎలైన్‌మెంట్ ప్రతిపాదనను వెనక్కి తీసుకుంది. రాజధాని అమరావతి మీదుగానే బుల్లెట్ రైల్ వెళ్లేలా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అలాగే తిరుపతి–చిత్తూరు లింక్ కారిడార్ డీపీఆర్ తయారీకి అనుమతిచ్చింది. బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేందుకు నిర్మించనున్న హైదరాబాద్–అమరావతి–చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ రాజధాని అమరావతి మీదుగానే వెళ్లనుంది. అమరావతికి కొంత దూరంలో రావెల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనుండగా దానికి ఆనుకొని హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఉండాలని కొంతకాలం క్రితం సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీకి నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ సిద్ధమైంది. అయితే విమానాశ్రయానికి ఆనుకొని ఎలైన్‌మెంట్ ఖరారుచేస్తే ఆ కారిడార్ రాజధాని నగరానికి, విజయవాడకు దూరమైపోతుంది. విమానాశ్రయం సమీపం నుంచి గుంటూరు వైపు వెళ్లాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో రాజధాని నగరానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మొదట నిర్దేశించినట్లు అమరావతి మీదుగానే కారిడార్ వెళ్లేలా ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది .హైదరాబాద్–అమరావతి–చెన్నై కారిడార్ తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760.09 కిలోమీటర్లు ఉంటుంది. 18 స్టేషన్లు నిర్మిస్తారు. తెలంగాణలో 180.32 కిలోమీటర్లు కాగా, హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. ఏపీలో 518.54 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇందులో దాచేపల్లి మొదటి స్టేషన్ అవుతుంది. ఆ తర్వాత అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి స్టేషన్లు నిర్మిస్తారు. తమిళనాడులో 61.23 కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మించనుండగా, అందులో తిరువళ్లూరు, చెన్నై ఔటర్ రింగ్‌రోడ్ లేదా మింజూర్, చెన్నై సెంట్రల్ స్టేషన్లు ఉంటాయి. హైదరాబాద్– అమరావతి– చెన్నై కారిడార్ తిరుపతి విమానాశ్రయం మీదుగా వెళ్తుండగా, చెన్నై–బెంగళూరు కారిడార్ చిత్తూరు మీదుగా వెళ్తుంది. ఈ రెండు కారిడార్లకు లింక్ ఉండేలా తిరుపతి– చిత్తూరు మధ్య అనుసంధాన హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని సీఎం చంద్రబాబు గతంలో సూచించారు. దీనిని పరిగణలోకి తీసుకున్న ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్ అధికారులు ఈ ఎలైన్‌మెంట్‌కు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీపై దృష్టిపెట్టారు. చెన్నై–బెంగళూరు కారిడార్‌లో నాలుగు సొరంగాలు నిర్మిస్తున్నారు. చెన్నై నగర పరిధిలో సెంట్రల్ స్టేషన్ వద్ద 1.73 కిలోమీటర్ సొరంగ మార్గం ఉంటుంది. అటు బెంగళూరులో రెండు చోట్ల 14.79 కిలోమీటర్ల మేర సొరంగ మార్గాలు నిర్మిస్తున్నారు. మధ్యలో చిత్తూరు జిల్లాలో కౌండిన్య వన్యప్రాణి అభయారణ్యం మీదుగా ఈ కారిడార్ వెళ్తుంది. దీంతో పలమనేరు సమీపంలోని అటవీ ప్రాంతంలో 11.8 కిలోమీటర్ల మేర సొరంగం నిర్మించి, దానిలో నుంచి కారిడార్ వెళ్లేలా చూస్తారు. చెన్నై– బెంగళూరు కారిడార్ మొత్తం 306 కిలోమీటర్లు కాగా, అందులో తమిళనాడులో 133 కిలోమీటర్లు, ఏపీలో 72 కిలోమీటర్లు, కర్ణాటకలో 101 కిలోమీటర్లు ఉంటుంది. తమిళనాడులో చెన్నై సెంట్రల్, పూనమల్లె, పరందూరు, ఏపీలో చిత్తూరు, కర్ణాటకలో కోలార్, కొడిహళ్లి, వైట్‌ఫీల్డ్, బయప్పనహళ్లి స్టేషన్లు కలిపి మొత్తం 7 స్టేషన్లు ఉంటాయి. మన రాష్ట్రం మీదుగా వెళ్లే హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ కారిడార్ మొత్తం 597 కిలోమీటర్లు ఉంటుంది. ఇందులో తెలంగాణలో 239 కిలోమీటర్లు, ఏపీలో 264 కిలోమీటర్లు, కర్ణాటకలో 94 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, ఆమనగల్లు, మన్ననూర్ లేదా పెన్మిల, సోమశిల, ఏపీలో కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం, కర్ణాటకలో అలిపురా, దేవనహళ్లి, కొడిహళ్లి స్టేషన్లు కలిపి మొత్తం 15 స్టేషన్లు నిర్మించనున్నారు.

## 'నీట్'గా నో చెప్పిన అధికారులు

**మొదటిపేజీ తరువాయి -** నీట్–యూజీ 2026 రీ–ఎగ్జామినేషన్ తెలంగాణలో కొనసాగుతోంది. పరీక్షను పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఈసారి జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీస్ శాఖలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. పలు చోట్లు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు. సోమాజిగూడలోని రాజభవన్ ప్రభుత్వ హైస్కూల్ నీట్ పరీక్షా కేంద్రానికి కేవలం ఒక్క నిమిషం ఆలస్యంగా చేరుకున్న ముగ్గురు విద్యార్థులను అధికారులు పరీక్షకు అనుమతించలేదు. సమయపాలన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురయ్యారు. సికింద్రాబాద్‌లోని కీస్ పాఠశాలలో నీట్ పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వచ్చారు. దీంతో ఇద్దరు విద్యార్థులను పరీక్ష కేంద్రంలో ఉన్న అధికారులు వెనక్కి పంపారు. పరీక్షా సమయానికి సకాలంలో రాకపోవడంతో అధికారులు వెనక్కి పంపగా ఓ విద్యార్థిని కన్నీటి పర్యంతమైంది. పరీక్ష మొదలైనప్పటికీ అనుమతిస్తారనే ఆశతో కొంత మంది విద్యార్థులు అక్కడే ఎదురుచూస్తున్నారు. బాగ్‌లింగంపల్లిలో నీట్ పరీక్ష కేంద్రానికి విద్యార్థిని ఆలస్యంగా వచ్చింది. బాగ్‌లింగంపల్లి బదులు తొలుత శేరిలింగంపల్లి వెళ్లిన విద్యార్థిని ఝాన్సీప్రియ పొరపాటు గ్రహించి బాగ్‌లింగంపల్లి వచ్చేలోపు గడువు ముగిసింది. నీట్ పరీక్ష రాసేందుకు కొడంగల్ నుంచి వచ్చింది.


కోఠిలోని నీట్ పరీక్ష కేంద్రానికి నలుగురు విద్యార్థులు ఆలస్యంగా వచ్చారు. పరీక్ష కేంద్రంలోకి అనుమతించకపోవడంతో వెనుదిరిగారు.

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!



**మొదటిపేజీ తరువాయి -** ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్‌లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్‌లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు. రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటమే ఈ వైరస్‌ల వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. గాలిలో వైరస్‌లు ఎక్కువసేపు నిలిచిపోవడానికి ఈ పరిస్థితులు దోహదపడుతున్నాయని బీఎంసీ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దక్షా షా తెలిపారు. వర్షాలు విస్తారంగా కురిస్తే వాతావరణం శుభ్రపడి, వైరస్‌ల వ్యాప్తి తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ శాతం స్వల్ప లక్షణాలతోనే ఉన్నప్పటికీ, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సొంతంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని, లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

## తమిళనాడులో ఘోర ప్రమాదం



**మొదటిపేజీ తరువాయి -** ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ దుర్ఘటనలో మరో 74 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలోని కన్నిగైపెట్టై గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో అమోనియా గ్యాస్ ఒక్కసారిగా లీక్ కావడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ఊపిరాడక కుప్పకూలిపోయారు. బాధితుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారేనని తెలుస్తోంది. వీరిలో చాలా మంది 24–25 ఏళ్ల వయసున్న యువతులే ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని వేల్స్, వెంకటేశ్వర ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 11 మంది వెంటిలేటర్లపై ఉన్నారని, మరికొందరికి ఇంట్యూబేషన్ చేశామని వైద్యులు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లోని వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే గ్యాస్ లీక్ అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఘటనా స్థలాన్ని, ఆసుపత్రులను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై, కంపెనీలో భద్రతా లోపాలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ 'విశ్వగురువు'గా ఎదుగుతోందని కొనియాడారు. యోగాను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో రామ్‌దేవ్ బాబా కృషి అమోఘమని ఆయన ప్రశంసించారు. ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీ నుంచి 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తామని, అందులో యోగాను అంతర్భాగం చేస్తామని వెల్లడించారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను తిరుపతిలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం గంట సమయం యోగా, ధ్యానం కోసం కేటాయిస్తే ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదని చంద్రబాబు సూచించారు.

## సీఎం చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి

**మొదటిపేజీ తరువాయి -** ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. పీఎం–కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5,000, కేంద్రం వాటాగా రూ.2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ.7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల, ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా, కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల బీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె సూచించారు.

## ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!



**మొదటిపేజీ తరువాయి -** విద్యార్థులు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, యువత భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ



**మొదటిపేజీ తరువాయి -**రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనలో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలతో వస్తానని, అధికారులతో కలిసి సమావేశానికి హాజరవుతానని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా మెట్రో మొదటి దశకు సంబంధించిన ఐఆర్ఎఫ్‌సీ (ఐఆర్ఎఫ్‌సీ) నిధుల విడుదల, రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులపై చర్చించాల్సి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. పెండింగ్ అంశాలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు.

## ముగిసిన నీట్ రీ ఎగ్జామ్... ఇక అందరి దృష్టి ఫలితాలపై!

**ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ 2026 పునఃపరీక్ష**

**ఫిజిక్స్ కఠినంగా, బయాలజీ సులభంగా ఉందన్న విద్యార్థులు**

**దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది హాజరు**

**జూన్ 28 నాటికి అధికారిక ఆన్సర్ కీ విడుదల అంచనా**

**జూలై చివరి వారంలో ఫలితాలు వెల్లడయ్యే అవకాశం**




దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూసిన నీట్ యూజీ 2026 రీ ఎగ్జామ్ ఆదివారం (జూన్ 21) ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు ఈ పరీక్షను నిర్వహించారు. దివ్యాంగులకు 6.20 గంటల వరకు పరీక్ష రాసే అవకాశం కల్పించారు. సుమారు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. భారత్‌తో పాటు రియాద్‌లోని అంతర్జాతీయ కేంద్రంలో కూడా పరీక్షను విజయవంతంగా పూర్తి చేశారు. కాగా, ఎప్పట్లాగానే పలు పరీక్ష కేంద్రాల వద్ద ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు, తమను లోపలికి అనుమతించకపోవడంతో కన్నీటి పర్యంతం కావడం కనిపించింది. పరీక్ష రాసిన విద్యార్థుల ప్రాథమిక విశ్లేషణ ప్రకారం, ఈసారి ప్రశ్నపత్రం మొత్తం మీద మధ్యస్థంగా ఉంది. అన్ని విభాగాల్లోకెల్లా ఫిజిక్స్ అత్యంత కఠినంగా ఉందని, ఆ తర్వాత కెమిస్ట్రీ ఉందని విద్యార్థులు తెలిపారు. అయితే, బయాలజీ విభాగం మాత్రం చాలా సులభంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు. పరీక్ష ముగియడంతో, వివిధ కోచింగ్ సంస్థలు త్వరలోనే అనధికారిక ఆన్సర్ కీలను విడుదల చేయనున్నాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అధికారిక ప్రాథమిక ఆన్సర్ కీని జూన్ 28 నాటికి విడుదల చేసే అవకాశం ఉంది. దీనిపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత తుది కీని, ఫలితాలను ప్రకటిస్తారు. నీట్ యూజీ 2026 ఫలితాలను జూలై చివరి నాటికి వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు తమ స్కోర్‌కార్డులను అధికారిక వెబ్‌సైట్ అవవ్.ఄు.అఆఎ.అఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 2026లో జరిగిన పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో, దానిని రద్దు చేసి ఈ పునఃపరీక్షను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజా సమాచారం కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను గమనించాలని అధికారులు సూచించారు.

## కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు

**డ్రైవర్ అప్రమత్తతో 41 మంది సేఫ్**

**కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దగ్ధమైన ఎలక్ట్రిక్ బస్సు**

కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఇవాళ ఉదయం 41 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సు అలుగునూరు దాటి కాకతీయ కాలువ సమీపానికి చేరుకోగానే ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన డ్రైవర్ ప్రశాంత్, బస్సును రోడ్డు పక్కన ఆపివేశారు. క్షణాల్లోనే ఆయన బస్సు డోర్‌తో పాటు ఎమర్జెన్సీ ద్వారాన్ని కూడా తెరిచి ప్రయాణికులందరినీ కిందకు దింపేశారు. ప్రయాణికులు కిందకు దిగిన నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.



వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
సోమవారం 22 - 06 - 2026

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్




**చౌటుప్పల్,జూన్21 (వార్త వేకువ) :** యువత,నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు చెందిన బోడిగే భాను గౌడ్ నెలకొల్పిన స్టార్ ఈవెంట్ డీజే ను మరియు భువనగిరి శివ గౌడ్ మెకానిక్ షాప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు.ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి జీవనోపాధి కల్పించిన వారవుతారన్నారు.అనంతరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో స్థానికులు,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## జిల్లెలగూడలోని చందన చెరువు వద్ద సత్యం యోగా సెంటర్ మరియు సబితమ్మ శక్తిదళ్ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

**మీర్పేట్ జూన్ 21 (వార్త వేకువ) :** జి. హెచ్. ఎం. సి పరిధి 60 డివిజన్ మీర్పేట్ జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొని యోగా సాధన చేశారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు."ఆరోగ్యమే మహా భాగ్యం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్‌లి సూచించారు ఈ సందర్భంగా సబితమ్మ శక్తి దళ్ కన్వీనర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ టి షర్ట్స్(సబితమ్మ శక్తి దళ్ పేరుతో), యోగా సాధకులకు చేతిటవాల్స్ , వాటర్ బాటిల్స్, పండ్లను పంపిణీ చేశారులి ఈ సందర్భంగా అనిల్ యాదవ్ యోగా గురువులను శాలువాలతో సన్మానించి అభినందించి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యోగా గురువులు సత్యం, ఆకుల శ్రీనివాస్, లక్ష్మారెడ్డీ, "డా "శంకర్ కుమార్, మేకల కృష్ణ ముదిరాజ్, నాగయ్య ముదిరాజ్, మరియు మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, మాజీ టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు అబ్బనమొని గోపి యాదవ్, బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, కాంటెస్టెడ్ ఫ్లోజ కర్రే వెంకటేష్ కుర్మ, నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు ఉప్పు నవీన్,కేతరాజు శంకర్ , ఐతరాజు వెంకటేష్, చందు వద్ది రజిని కాంత్ ముదిరాజ్, శివ కృష్ణ ముదిరాజ్, సంతోష్ పాల్గొన్నారు.








# దివిస్ పరిశ్రమలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**చౌటుప్పల్,జూన్21 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని దివిస్ పరిశ్రమలో జూన్ 21 రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా గురువు పాలకూరల పాండు ఆధ్వర్యంలో పరిశ్రమ ఉద్యోగులందరూ యోగాసనాలు చేశారు.అనంతరం యోగా గురువు పాలకూరల పాండు మాట్లాడుతూ.. ఉద్యోగులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పరిశ్రమలో పనిచేయడం వలన ఆరోగ్యం ఉండడానికి ప్రతిరోజు ఉదయం 10 నిమిషాలు యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సంతోషంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు.అందువలన పరిశ్రమలోని ఉద్యోగులందరూ ప్రతిరోజు ఉదయం యోగ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ మురళీకృష్ణ, నాగమల్లేశ్వరరావు,డిప్యూటీ జనరల్ ప్రొడక్షన్,డి.శ్రీనివాస్ డిజిఎం,శివప్రసాద్ ఏజీఎం, ఏడి.రావు,సీనియర్ మేనేజర్ ప్రొడక్షన్,ఏ.శ్రీధర్ రావు,మరియు పరిశ్రమ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు వ్యవసాయం చేసుకునే గిరిజన పేద గిరిజనేతర రైతులకు కూడా ఫెర్టిలైజర్ బుకింగ్ యూప్ అందాలి.

## సిపిఎం నేత భూక్య వీరభద్రం డిమాండ్.



**కొణిజర్ల జూన్ 21 (వార్త వేకువ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ బుకింగ్ యూత్ ద్వారా యూరియా పంపిన విధానంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్నా గిరిజనులు లేదా గిరిజన ఇతర రైతులకు కూడా అవకాశం కల్పించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యూత్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడానికి పట్టాదార్ పాస్ పుస్తకం లేదా అటవీ హక్కు పత్రం తప్పనిసరి చేయటం వల్ల దశాబ్దాలుగా పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న వేలాదిమంది గిరిజన గిరిజన ఇతర రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల కారేపల్లి ఏన్కూర్ కామేపల్లి జూలూరుపాడు మండలాలతో పాటు ఖమ్మం నియోజవర్గంలోని రఘునాథపాలెం సత్తుపల్లి ప్రాంతంలో పెద్ద సంఖ్యలో రైతులు పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరులు చాలామందికి ఇప్పటికీ హక్కు పత్రాలు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో గిరిజనులకు కొంతమేరకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసినప్పటికీ, ఇంకా అనేకమంది అర్హులైన గిరిజనులకు హక్కు పత్రాలు లభించలేదని, గిరిజన ఇతర పేద రైతుల సమస్యలు మరింత క్లిష్టంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం యూత్ లో అధికారిక భూ రికార్డులు ఉన్న రైతులకు మాత్రమే నమోదు అవకాశం కల్పించడం వల్ల ఈ రైతులు యూరియా పొందే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా బుకింగ్ అవకాశం కల్పించేటట్లు పట్టాలు లేని పోడు రైతులకు కూడా స్థానిక వ్యవసాయ అధికారుల ధ్రువీకరణ క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా ప్రత్యేక లాగిన్ లేదా ప్రత్యామ్నాయ విధానం ద్వారా యూరియా అందాల సాఫ్ట్వేర్ లో మార్పులు తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షా కాలం ప్రారంభమై సాగు పనులు ఊపందుకుంటున్న నేప థ్యంలో ఎరువుల కొరత లేదా కృత్రిమ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అధిక ధరలకు ఎరువులు కొను గోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన గిరిజన గిరిజనతర పేద రైతులందరికీ ఫెర్టిలైజర్ బుకింగ్ యూప్ ద్వారా వచ్చిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోడు రైతులను సమీ కరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# శ్రీ సోమనాథ క్షేత్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చౌటుప్పల్,జూన్21 (వార్త వేకువ) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ సోమనాథ మహర్షికి పూజలు నిర్వ హించి మనోయోగ సాధన చేశారు. సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ మనోయోగ సాధనతో కలిగే ప్రయోజనాలను వివరించారు.నిత్యం ఈ క్షేత్రంలో మనోయోగ శిక్షణనివ్వనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుభాష్ చంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారు కుటుంబానికి కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 21 (వార్త వేకువ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పినపాక మండలం టి కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎరుకొండ లక్ష్మి నిర్మలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేస్తోందన్నారు. పేద కుటుంబాలపై వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, కళ్యాణ లక్ష్మి చెక్కు పొందుకున్న లబ్ధిదారురాలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,కికృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో టి.పి.సి.సి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



**జి.హెచ్.ఎమ్.సి జూన్ 21 (వార్త వేకువ):** ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని లెనిన్ నగర్ లో బూడిద భాగ్య నరహరి గార్ల కు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు కిచన్న గారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఆ దంపతులు అనంతరం సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చెప్పిన 6 గ్యారంటీ అమలు చేసే దశగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కొద్దిగా ఆలస్యమైన చెప్పిన మాట వేసిన అడుగు ప్రజల శ్రేయస్సు కోసమేనని గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, 34 వార్డ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ, మాజీ కోప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నక్క బాల కృష్ణ సార్ల రావి గడివేముల కృష్ణ, నాయకులు మట్ట సత్య నారాయణ గుడేటి నర్సింహా, జానయ్య, జెగన్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను దీవించారు.



# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా జూన్ 21 (వార్త వేకువ) :** దుమ్ముగూడెం మండలం లో, చిన్న బండిరేవు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని, గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేద ప్రజల సొంతింటి గల నెరవేరుతున్న సందర్భంగా గృహప్రవేశానికి విచ్చేసిన భద్రా చలం నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి కృతజ్ఞతలు, కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ – గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సందర్భంగా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారి దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యుడు కుమార్తె జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా జూన్ 21 (వార్త వేకువ) :** భద్రాచలం, పట్టణ కేంద్రంలోని పలు శుభకార్యాలలో పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కొత్తపేట కాలనీలో రామకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ ముదిగొండ రామకృష్ణ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షింతలు వేసి చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సతీమణి ప్రవీణ ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, డాక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పలు గ్రామాలలో బాధితులకు ఆర్థిక సహాయం



**గుర్రంపోడు జూన్ 21 (వార్త వేకువ) :** గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గోపాల్ రెడ్డి.. ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కొప్పుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ర శ్రీనివాస్ గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడు తుండ టంతో ఆయనను కలిసి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా, ఇటీవల మరణించిన తరి నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన భార్య వెంకట మ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్, వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముడుసు పవన్, గంటే కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా జూన్ 21 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు జన్మదినం పురస్కరించుకొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్వర్యంలో 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు, జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, చింతాడి రామకృష్ణ, సతీష్, ఏలూరి రాము, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని భాను, గాడి రాజేష్, రౌతుల సాయి పవన్, వేముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం

## డిసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా జూన్ 21 (వార్త వేకువ) :** యోగాడే సందర్భంగా నందనవనంలో జరిగిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.12వ అంతర్జాతీయ యోగాడే సందర్భంగా ఆదివారం పాల్వంచ మండలం పరిధి సోములగూడెం అటవీ ప్రాంతంలోని నందనవనంలో వాకర్స్ ఆధ్వర్యంలో వ్యాయామం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 5 కిలోమీటర్ల నడక చేశారు. నందనవనంలోని వ్యాయమ సామగ్రితో వ్యాయామం చేశారు.ఈ సందర్భంగా ,కొత్వాల మాట్లాడుతూ మానవాళికి ఆరోగ్యకరమైన జీవనం, మానసిక ప్రశాంతత వ్యాయామం వలననే చేకూరుతుందన్నారు. మానవాళి జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధికమించేందుకు యోగ తోపాటు వ్యాయామం, నడక ఎంతో అవసరమని ,కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శిరంశెట్టి కాంతారావు, గోవిందు, మండల సత్యనారాయణ, గంధం నరసింహారావు, రవి, రాంబాబు, సంపత్, హుత్తసేన్ గౌడ్, సునీల్, శ్రీనివాస చారీ, మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రికి ఎమ్మెల్యే నివాళి



**వలిగొండ జూన్ 21 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం: రెడ్ల రేపాక గ్రామ కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రి రోడ్డు ప్రమాదంలో నిన్న మృతి చెందారు. విషయం తెలుసు కున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మరియు పీసీసీ డెలిగేట్ తంగాళ్ళ పల్లి రవి కుమార్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ మాజీ జెడ్పిటిసి వాకిటి అనంతరెడ్డి వలిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ మాజీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ కందుల నరసింహ (మాజీ పోలీస్) దంతూరి రవి శంకర్ పంతంగి శ్రీనివాస్ గుప్తా ఇతర కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అనంతరం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు

# జగద్గిరిగుట్టలోని జయశంకర్ 15 వర్ధంతి కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జూన్ 21, (వార్త వేకువ) :** విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగద్గిరిగుట్ట లోని జయశంకర్ చౌరస్తాలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ 15 వర్ధంతి కార్యక్రమంలో జెకె శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించి, ఈ తెలంగాణ రావడానికి వారు అహర్నిశలు కష్టపడి నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణ వస్తనే అవి సాధ్యమైతే అని చెప్పేసి ఎనలేని పోరాటం చేసిన మహానుభావుడు నిజంగా వారు మన తెలంగాణ జాతిపిత అనడంలో సంశయం లేదు కాబట్టి వారి యొక్క ఆశయాలు ముందు తీసుకెళ్దామని అన్నారు. విశ్వ బ్రాహ్మణులకు వారి కులవృత్తులు చేయడానికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని అదేవిధంగా వారి యొక్క కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ చారి ప్రధాన కార్యదర్శి మనోహర్ సలహాదారులు బిక్షపతి చారి రాజు హనుమంతు చారి, వేణు మధు రాజు యాదవ్ నాగరాజు యాదవ్ కుమార్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి తృప్తినిచ్చేది సేవే మానవ సేవే మాధవ సేవ

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు :** మనిషి జీవితంలో ఎంత ఆస్తి సంపాదించినా, ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నిజమైన తృప్తి మాత్రం సేవ ద్వారానే లభిస్తుందని, మానవ సేవే మాధవ సేవ అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని శుభం కన్వెన్షన్ హాల్, మస్తాన్ దర్గా ప్రక్కన గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు సమాజానికి చేస్తున్న సేవలు అసాధారణమని కొనియాడారు. కుటుంబ సభ్యులు లేని అనాథ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం వంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. గత ఏడాది కాలంగా కోవిడ్ ఫైటర్స్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తాను పరిశీలిస్తున్నానని తెలిపారు. అంత్యక్రియల అనంతర కార్యక్రమాలు నిర్వహించేందుకు స్మశాన వాటికల సమీపంలో అవసరమైన సౌకర్యాలతో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసే అంశాన్ని మున్సిపల్ అధికారులతో చర్చిస్తున్నామని వెల్లడించారు. వివిధ కమ్యూనిటీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడు ప్రాంతాల్లో ఇలాంటి సౌకర్యాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కోవిడ్ ఫైటర్స్ సంస్థకు ప్రత్యేక వాహనం అవసరమని వారు కోరిన నేపథ్యంలో, దాతల సహకారంతో వచ్చే ఆరు నుంచి ఏడు నెలల్లో ప్రత్యేక వాహనం సమకూర్చేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటి గడప దాటి ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడమే సాధికారతకు తొలి అడుగని అన్నారు. ప్రభుత్వాలు అవకాశాలు కల్పించినా, మహిళలు తమలోని భయాలు, సంకోచాలను అధిగ ˇమించి ముందుకు రావాలని సూచించారు. ఈ శిక్షణ పొందుతున్న మహిళలు ఇప్పటికే విజయానికి తొలి అడుగు వేశారని అభినందించారు.టైలరింగ్ అనేది కేవలం నాలుగు కుట్లు వేయడం మాత్రమే కాదని, వృత్తిలో నైపుణ్యం, నిబద్ధత, ప్రొఫెషనలిజం ఉండాలని సూచించారు. మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, గుంటూ రులోనే ఉత్తమ టైలర్లుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సభ్యులు మరియు సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోవిడ్ ఫైటర్స్ అల్లా బక్షు, వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.



# యోగాంధ్ర జిల్లా స్థాయి పోటీలు





**అనంతపురం :** యోగాంధ్ర - 2026 సంవత్సరం సందర్భంగా అనంతపురం నగరంలోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జిల్లా స్థాయి జూనియర్ విభాగపు బాల బాలికలకు వ్యక్తిగత యోగాసన, ప్రాణాయామ మరియు గ్రూప్ యోగా విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి మరియు జిల్లా యోగాంధ్ర కార్యక్రమం ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి, యోగాంధ్ర కాంపిటీషన్స్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డా.రామకుమార్, డిఎస్డిఓ మంజుల, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, రాజశేఖర్ మరియు ఇతర ఫిజికల్ డైరెక్టర్లు, బాల బాలికలు హాజరయ్యారు. 15వ తేదీన సోమవారం 19-35 సంవత్సరాలలోపు వారికి మరియు 35 సంవత్సరాలు పైబడిన వారికి సోలో యోగ ప్రదర్శన, ప్రాణాయామ, సింక్రనైజ్డ్ యోగా ప్రదర్శన పోటీలు జరుగుతాయి. 16వ తేదీన యోగ క్విజ్, యోగా స్లోగన్, యోగా ఎస్సే రైటింగ్, యోగ సాంగ్ యోగ షార్ట్ ఫిలిం, యోగా ఫోటోగ్రఫీ విభాగాలలో అన్ని వయసుల విభాగాల వారికి పోటీలు జరుగుతాయి.

# పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించండి : జిల్లా కలెక్టర్.



**గుంటూరు :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ కోరారు. అర్జీల పరిస్థితి తెలుసుకొనుటకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1100 ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పి.జి.ఆర్.ఎస్ తో పాటు రెవెన్యూ క్లినిక్ లను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.మీకోసం వెబ్ సైట్ Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలియజేసారు.

# అతిసార నివారణకు ఓఆర్ఎస్ ద్రావణమే ప్రాణాధారం

## డి ఎం హెచ్ ఓ

**గుంటూరు :** 'అతిసార నివారణకు ఓఆర్ఎస్ ద్రావణమే ప్రాణాధారం' అన్న అంశం పై డిఎంహెచ్ఓ డా. కె. విజయలక్ష్మి మాట్లాడుతూ, భారతదేశంలో చంటి బిడ్డల్లో డయేరియా లేదా అతిసారం ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పరిణమించిందన్నారు. ప్రతి సంవత్సరం అతిసారం (డయేరియా )వల్ల ఐదు సంవత్సరాల పిల్లల్లో 4.3% మరణాలు సంభవిస్తున్నా యన్నారు. డయేరియా నివారణకు ముందస్తు గుర్తింపు, ఓఆర్ఎస్ ద్రావణం మరియు జింక్ మాత్రల వినియోగం ద్వారా ఈ మరణాలను నిరోధించవచ్చని తెలియజేశారు.అతిసార వ్యాధి నివారణలో భాగంగా దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' చేపట్టినదన్నారు.డయేరియా నివారణకు పరిశుభ్రత మరియు ఓఆర్ఎస్ పాకెట్స్ వినియోగం పై దృష్టి పెట్టుట అవసరమన్నారు.ఇందులో భాగంగా జూన్ 01వ తేది నుండి 15 వరకు సన్నద్ధత దశ, మరియు 16నుండి 31 వరకు కార్యా చరణ దశ గా ఈ కార్యక్రమం దేశావ్యాప్తం గా అమలుపరచ బడుతుందన్నారు. 'సన్నద్ధత దశ'లో భాగంగా ప్రణాళిక, శిక్షణ మరియు ఇతర లైన్(సహచర )డిపార్ట్మెంట్(శాఖల )లతో సహకారం, ఓఆర్ఎస్ పాకెట్లు మరియు జింక్ బిళ్ళల పంపిణీకి ప్రణాళిక తయారు చేసుకొనవలెనన్నారు. 'కార్యాచరణ దశ' లో భాగంగా చంటి బిడ్డలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించుట, రోటా వైరస్




వ్యాక్సిన్ అందజేయుట, చేతుల పరిశుభ్రత, రక్షిత తాగునీరు అందజేయుట, ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ టాబ్లెట్లు అందజేయుటన్నారు. ప్రధానంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మరియు అంగన్వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా ఓఆర్ఎస్,జింకు కార్నర్లు ఏర్పాటు చేస్తామన్నారు. తల్లితండ్రుల్లో మరియు పిల్లల్లో ఈ కార్యక్రమం పట్ల అవగాహన కార్యక్రమాలు,పాఠశాలల్లో నిర్వహించు పేరెంట్ టీచర్ మీటింగుల (పీటీఎం)ను వేదికలుగా వినియోగించుకోవాలన్నారు. అతిసార కేసులు ప్రబలకుండా ముందుగా ఇంటింటి సర్వేలెన్స్,సత్వర స్పందన మరియు అత్యవసర మందులు సమకూ ర్చుకొనుట ప్రధానంగా చేపట్టవలెనన్నారు.'స్టాప్ డయేరియా' కాంపెయిన్ ప్రధానంగా లైన్ డిపార్ట్మెంట్లయిన,విద్య, మహిళా సంక్షేమం, జలవనరులు మరియు గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల సహకారం వల్ల విజయవంతంగా అమలుపరచబడుతుందన్నారు. ఇంతే కాకుండా ఆయా గ్రామాలలో డ్వాక్రా, స్వయం సహాయక బృందాలు, లోకల్ రేడియో, రేషన్ షాపుల వద్ద మరియు వీధి ప్రదర్శన ద్వారా సమాజంలో ఈ కార్యక్రమం పట్ల అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నదన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో భాగంగా చంటి బిడ్డల్లో వచ్చే డయేరియా గుర్తింపు, ఓఆర్ఎస్ మరియు జింక్ టాబ్లెట్లు వినియోగం పట్ల ఏఎన్ఎం మరియు ఆశ లు సమాజంలో అవగాహన కలిగించవలెనన్నారు. గుంటూరు జిల్లాలో ఈ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విజయవంతం కొరకు వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమం, పంచాయితీ రాజ్, విద్య, గ్రామీణ నీటి సరఫరా,మరియు పట్టణాభివృద్ధి శాఖ లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయవలసినవసరం ఉన్నదన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 1,45,000 మంది ఐదు(0-5సం.)సంవత్సరంలోపలి చంటి బిడ్డలకు అందజేయుటకు 2,14, 630 ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు 1,07,450 జింక్ టాబ్లెట్లు గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచబడ్డాయన్నారు. అవసరమైన రిజర్వ్ స్టాకు ఆయా ఆరోగ్య కేంద్రాల్లో మరియు జిల్లా కేంద్రంలో పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచబడినవని తెలియజేశారు.

# గుంటూరులో పచ్చదనానికి పెద్దపీట వేస్తా

## ఎంపీ భాష్యం రామకృష్ణ.



**గుంటూరు :** గుంటూరు నగరంలో పచ్చదనం, పారిశుద్ధ్య అభివృద్ధికి పెద్దపీట వేస్తానని రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ స్పష్టం చేశారు. బృందావన్ గార్డెన్స్లో జరిగిన సన్మానంలో ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నగరంలో మౌలిక వసతులు మెరుగుప రుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం రామకృష్ణను, మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య ను శాలువాలతో సత్కరించారు.

# రెడ్ క్రాస్‌లో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం










**అనంతపురము :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ రక్తకేంద్రంలోని తలసేమియా బ్లాక్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మరియు రిటైర్డ్ ఏఎస్పీ మల్లికార్జున వర్మ, రెడ్ క్రాస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మరియు ఓఎస్డీ డాక్టర్ జి.లక్ష్మణ ప్రసాద్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మల్లికార్జున వర్మ మాట్లాడుతూ రక్తదానం అన్నిదానా లలోకెల్లా గొప్పదానమని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ద్వారా ఇప్పటికే అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.డాక్టర్ జి. లక్ష్మణ ప్రసాద్ మాట్లాడుతూ రక్తంలోని ఏ, బి, ఓ గ్రూపులను కార్ల్ ల్యాండ్‌స్టైనర్ కనుగొనడం వైద్య రంగంలో ఒక విప్లవాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన కార్యక్రమాలతో పాటు నేత్రదానం, కార్నియా సేకరణ, అత్యవసర వైద్య సేవలు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల ప్రారంభించిన తలసేమియా కేంద్రానికి లైసెన్స్ మంజూరు కోసం ఎదురుచూస్తున్నామని, త్వరలోనే తలసేమియా బాధితులకు సేవలు ప్రారంభిస్తామని వెల్లడించారు.జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల మాట్లాడుతూ రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. తాను కూడా తరచూ రక్తదానం చేస్తుంటానని తెలిపారు. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల క్రితం భారీ రక్తదాన శిబిరం నిర్వహించి గణనీయమైన రక్తాన్ని సేకరించామని గుర్తుచేశారు. రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రక్తదానం చేసిన దాతలకు, రక్తదాన శిబిరాలు నిర్వహించిన సంస్థలకు, కళాశాలలకు, కంపెనీల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో రక్త కొరత లేకుండా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలో విశేషంగా రక్తదాన కార్యక్రమాలు నిర్వహించిన ఎస్ఆర్‌సీ ట్రస్ట్ తరఫున అమిలినేని సురేంద్రబాబుకి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్కి, జేఎన్‌టీయూ కళాశాల ప్రతినిధులకు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరఫున ఎల్. నరేంద్రనాథ్ చౌదరి గారికి, పరిటాల కుటుంబీకులకు, మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు రెడ్ క్రాస్ తరఫున ప్రత్యేక సన్మానం చేశారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కార్యక్రమాల్లో అనంతపురము జిల్లా రెడ్ క్రాస్ మూడు విభాగాల్లో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించిందని తెలిపారు. ఆ అవార్డుల స్వీకరణలో భాగస్వాములైన జేఎన్‌టీయూ, సాకే శైలజానాథ్ గారు, అదానీ ఇండస్ట్రీస్ ప్రతినిధులను అభినందించారు. అనంతరం జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహించి రెడ్ క్రాస్‌కు సహకరించిన వివిధ విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కంపెనీల ప్రతినిధులకు జ్ఞాపికలు మరియు జిల్లా కలెక్టర్ గారి సంతకంతో కూడిన ప్రశంసా పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో తరిమెల అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ 24 గంటలపాటు నాణ్యమైన రక్తాన్ని అందుబాటులో ఉంచడం ద్వారా జిల్లాలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు. దీనివల్ల రక్తం పేరుతో జరిగే అక్రమ వసూళ్లను అరికట్టగలుగుతున్నామని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు అందరి మద్దతు ఉంటుందని, మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, స్వచ్ఛంద రక్తదాతలు, వివిధ సంస్థల ప్రతినిధులు, కళాశాలల విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెం ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ లో పేదలకు అందని ఎన్టీఆర్ కిట్లు

## పాత చీరలు, దుస్తులు శిశువుకు వాడడం వలన ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం



**ఎర్రగొండపాలెం :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచడంతో పాటు, పుట్టిన బిడ్డల ఆరోగ్య రక్షణ కోసం ప్రవేశపెట్టిన 'ఎన్టీఆర్ బేబీ కిట్లు' పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మార్కాపురం జిల్లా, ఎర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ గవర్నమెంట్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఎన్టీఆర్ బేబీ కిట్లు పంపిణీ నిలిచిపోవడంతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మార్కాపురం జిల్లా, ఎర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ గవర్నమెంట్ ఆసుపత్రిలో 90 శాతం మంది గిరిజనులు, నిరుపేద కుటుంబాలు ఎక్కువగా ప్రసవాలు చేయించుకుంటున్నారు. 2016లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించగా, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పేరు మార్చి కొన్ని నెలలు పంపిణీ చేసి 2021 నుండి పూర్తిగా నిలిపివేసింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరిస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలుకు మాత్రం నోచుకోలేదు. కిట్లు అందకపోవడంతో ఆర్థిక స్తోమత లేని వారు పాత చీరలు, దుస్తువులు శిశువుకు వాడుతున్నారు. దీనివలన పిల్లలకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ కిట్లను మంజూరు చేయవలసిందిగా , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కోరుకుంటున్నారు.

# క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్





**యర్రగొండపాలెం :** ఆదివారం నాడు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎర్రగొండపాలెం పట్టణంలోని ఓ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,తిరిగి మార్కాపురం బయలుదేరి వెళ్తుండగా , యర్రగొండపాలెం పట్టణంలోని కొత్తపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ఎదురు ఎదురు వస్తున్న కారు, బొలెరో వాహనాలు ఢీకొని పలువురికి తీవ్ర గాయాలైనాయి,అటుగా వెళుతున్న ఆదిమూలపు సురేష్ వారిని గమనించి వెంటనే 108 అంబులెన్స్‌కు కాల్ చేసి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడం జరిగింది.

# మడకశిర వైద్య సేవల మెరుగుదలపై మంత్రి సత్యకుమార్‌తో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భేటీ

ఆరోగ్య సేవల బలోపేతమే లక్ష్యం... మంత్రి సత్యకుమార్‌ను కలిసిన ఎంఎస్ రాజు

మడకశిరలో మెరుగైన వైద్య సేవల కోసం కీలక చర్చ

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం... మంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాజు

అభివృద్ధే లక్ష్యం... మడకశిర సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాజు



**ధర్మవరం :** మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజు ఆదివారం సాయంత్రం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో వైద్య మరియు ఆరోగ్య సేవలకు సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి గారితో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, వైద్యుల కొరత, అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, అత్యవసర వైద్య సేవల బలోపేతం, మందుల సరఫరా, గర్భిణీలు మరియు బాలింతలకు మెరుగైన వైద్య సేవలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మడకశిర నియోజకవర్గంలోని పీహెచ్‌సీలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణతో పాటు ఆధునిక వైద్య పరికరాల అందుబాటు పెంచాలని మంత్రి ని కోరారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందిస్తూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల బలోపేతానికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ--పట్టణ ప్రాంతాల మధ్య ఆరోగ్య సేవల వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.


# బూత్ లెవల్ ఏజెంట్లకు నియామక పత్రాలు అందించిన త్రిపురాంతకం మండల బిజెపి అధ్యక్షులు సముద్రాల ముని మల్లికార్జున



**ఎర్రగొండపాలెం :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటేందుకు త్రిపురాంతకం మండలంలోని అన్ని గ్రామాలకు త్రిపురాంతకం మండల బిజెపి అధ్యక్షులు సముద్రాల ముని మల్లికార్జున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందించారు.ఈ సందర్భంగా సముద్రాల ముని మల్లికార్జున మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు, మార్కాపురం జిల్లా నూతన అధ్యక్షులు పి.వి. కృష్ణారావు సూచనల మేరకు, త్రిపురాంతకం మండల పరిధిలోని పాత అన్నసముద్రం గ్రామంలోని 113, 114 బూత్‌లకు సంబంధించి బూత్ లెవల్ ఏజెంట్ల నియమించి వారికి నియామక పత్రాలు అందించడం జరిగిందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో త్రిపురాంతకం మండలంలో భారతీయ జనతా పార్టీ అన్ని గ్రామాలలో పోటీ చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# కనిగిరి పట్టణం లో వివాహ వేడుకలలో పాల్గొన్న ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

**ఎర్రగొండపాలెం :** ఆదివారం నాడు కనిగిరి పట్నం నందు టిడిపి సీనియర్ నాయకులు నన్నేసా మనవడి వివాహ వేడుకల్లో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఊరూరా ఉత్సాహంగా యోగా పండుగ

**ఆరోగ్యానికి యోగా ఒక్కటే మార్గమన్న నేతలు**

**రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవం**

**వేకువజాము నుంచే తరలివచ్చిన ప్రజలు**

**యోగా అనేది ఆరోగ్య మంత్రం అని ప్రతి ఒక్కరూ**

**నిత్యం పాటించాలని నేతలు సూచన**



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొని సామూహికంగా యోగాసనాలు వేశారు. యోగా అనేది ఆరోగ్య మంత్రం అని ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలని నేతలు సూచించారు.విజయనగరంలో బాలాజీ జంక్షన్ వేదికగా యోగా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వేలాది మంది యోగా సాధకులు పాల్గొని ఆసనాలు వేశారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ దామోదర్ పాల్గొన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదం చేస్తుందని వక్తలు తెలిపారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు యోగాసనాలతో ఆకట్టుకున్నారు. యోగాసాధనలో పాల్గొన్న వారికి కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.కృష్ణా జిల్లా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. మార్కాపురం ఎస్‌వీకేపీ కళాశాలలో జిల్లా స్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. వేదికపై విద్యార్థులు చేసిన యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఉత్తమ మార్గమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో భారీగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగసనాలు వేశారు.కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, విద్యార్థులు వందలాది మంది సోమప్ప కూడలిలో యోగాసనాలు వేశారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలు శిక్షకులు తెలియజేశారు. నంద్యాల పద్మావతి నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో జరిగిన యోగా కార్యక్రమంలో కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆసనాలు వేసిన కలెక్టర్ యోగాపై అవగాహన కల్పించారు.అనంతపురంలోని పోలీస్ పరేడ్ మైదానంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్ పాల్గొన్నారు. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాసనాలు వేయడమే కాకుండా ప్రతిరోజు ఆసనాలు వేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, కార్యకర్తలతో కలిసి మంత్రి యోగాసనాలు చేశారు.పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని శ్రీ కొండేపాటి సరోజినిదేవి మహిళా కళాశాలలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరంలోని పిరమిడ్ కేంద్రంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసనాలు వేశారు. పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయాలని బండారు సత్యానందరావు సూచించారు.కేంద్రపాలిత ప్రాంతం యానాంలోని ఇండోర్ స్టేడియంలో పుదుచ్చేరి పర్యాటక శాఖ, ఆయుష్ ఆసుపత్రి విభాగం ఆధ్వర్యంలో యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యానాం కలెక్టర్ శివరాజ్ మీనా, ఎస్పీ వరదరాజన్, కమిషనర్ రాఘవన్, ఆయుష్ ఆస్పత్రి డైరెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మదర్ థెరిసా నర్సింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు సంగీతానికి అనుగుణంగా వివిధ ఆకృతులలో యోగాసనాలు వేసి అకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊరంతా పండగ సందడి - విగతజీవులుగా 'దేవుడి' దంపతులు

**ఆ రాత్రి అసలేమైంది**

**పీరీల పండుగ నిర్వహణలో కీలకంగా వ్యవహరించేది బానోత్ రాజు నాయక్,సుశీల దంపతులు**

**ఈ విషయంలో గతంలో పలువురితో విబేధాలు**

**హత్యపై దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు**

**ఆదిలాబాద్‌లో భార్యభర్తల హత్య**



జరగాల్సిన వేడుక కోసం ప్రతి ఇల్లు సందడిగా మారగా, దేవుడి ఇంట మాత్రం విషాదం నెలకొంది. పండగ కార్యక్రమాలు దగ్గర ఉండి నిర్వహించాల్సిన దంపతులే దారుణ హత్యకు గురయ్యారు. ఆరు బయట నిద్రిస్తున్న భార్యాభర్తలను అత్యంత పాశవికంగా చంపేశారు. ఇంతకీ ఈ జంట హత్యలకు కారణమేంటి పండుగ సమయంలోనే వారిని ఎవరు చంపారు అసలు ఊరిలో పండుగకు ఈ హత్యలకు ఉన్న సంబంధమేంటనేది ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం భవానీనగర్‌లో పీర్ల పండుగ ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించుకుంటారు. ఈ వేడుక నిర్వహణలో కీలకంగా వ్యవహరించేది బానోత్ రాజు నాయక్, సుశీల దంపతులు. అతడికి ఒంటిపైకి దేవుడు వచ్చి భవిష్యత్ చెబుతాడని గ్రామస్థుల నమ్మకం. ఆయన్నే దేవుడిగా భావించి గ్రామస్థులు కానుకలు, ముడుపులు కూడా చెల్లించుకుంటారు. గ్రామస్థులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజు నాయక్ కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో పండగ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు. పండగ దగ్గర కొచ్చే సమయంలో నేలపైనే నిద్రిస్తాడు. అంతలా నియమ నిష్టలు పాటిస్తూ, అందరూ దేవుడిలా చూసుకునే రాజునాయక్‌ను అత్యంత దారుణంగా హతమార్చారు. భార్యతో కలిసి ఇంటి ముందు నిద్రిస్తున్న దంపతులిద్దరినీ ఘోరంగా చంపేశారు.ఈ పీర్ల పండగ నిర్వహించే క్రమంలో ఊరిలోని కొందరు వ్యక్తులతో రాజు నాయక్‌కు విభేదాలు వచ్చాయి. దీంతో గతేడాది ఆయన నిలబెట్టిన పీరీని ప్రత్యర్థులు దొంగిలించడమే గాక ఆ పీరీని ప్రతిష్టించే బంగ్లాకు సైతం నిప్పుపెట్టి తగులబెట్టారు. అప్పట్లో దీనిపై పెద్ద వివాదమే చెలరేగినా, పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. అయితే ఇప్పుడు మళ్లీ మొహర్రం వేడుకలకు అంతా సిద్ధమవ్వడంతో రాజునాయక్ కొత్తగా మరొక పీరీని తయారు చేయించి బంగ్లాలో ప్రతిష్టించాడు. ఈ వేడుక నిర్వహణలో భాగంగా దంపతులిద్దరూ ఉపవాస దీక్ష చేపట్టి, ఇంటి ఆవరణలోని నేలపైనే నిద్రించారు. తెల్లవారుజామున వారి కోడలు వచ్చి చూసేసరికి అత్తామామలిద్దరూ విగతజీవులుగా పడి ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు."భవానీ నగర్‌లో రాజు, అతని భార్య సుశీల అనుమానాస్పదంగా చనిపోయారని సమాచారం వచ్చింది. వెంటనే మేము అక్కడకు చేరుకుని ఫిర్యాదు నమోదు చేసుకున్నాం. ఆ తర్వాత మృతదేహాల్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాం. ఘటనా స్థలంలో కుక్కలతో పాటు క్లూస్ టీమ్‌తో వెతికించాం. కానీ అక్కడ ఎలాంటి ఆధారాలు దొరకలేదు.రాజునాయక్ దంపతులిద్దరినీ గొంతు నులిమి చంపినట్లుగా పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. గతేడాది పీరీని దొంగతనం చేసిన వారే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వేడుక సమయంలో రాజునాయక్ ఒంటిపైకి దేవుడు వస్తే తమ బండారం బయట పడుతుందని దొంగలే ఈ పని చేసినట్లు చెబుతున్నారు. రాజునాయక్‌ను చంపే క్రమంలో పక్కనే ఉన్న అతని భార్యను సైతం దుండగులు చంపి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు."ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపాం. గత ఏడాది పీరీల విషయంలో గొడవలు జరిగినట్టు తెలిసింది. ఆ గొడవలను అప్పుడు పోలీసులు సద్దుమణిగించారు. దీనిపై మళ్లీ అన్ని కోణాల్లో పూర్తి దర్యాప్తు జరిపి త్వరలోనే దానిపై పూర్తి వివరాలు వెల్లడిస్తాం.

# అల్లూరి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

**1,125 కిలోల సరకు స్వాధీనం**

**ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు వద్ద ఎన్‌సీబీ పోలీసుల దాడి**

**1,125 కిలోల గంజాయి స్వాధీనం**

**పట్టుబడిన సరకు విలువ సుమారు రూ.5.62 కోట్లుగా నిర్ధారణ**

**ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతం మీదుగా అక్రమంగా రవాణా అవుతున్న భారీ గంజాయి డంప్‌ను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో మెరుపుదాడి చేశారు. పాడేరు ఏజెన్సీ పరిధిలోని ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు సమీపంలో ఈ భారీ పట్టివేత జరిగింది. 1,125 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ సరకు విలువ మార్కెట్లో సుమారు రూ. 5 కోట్ల 62 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు.స్మగ్లర్లు పోలీసుల కళ్లుగప్పేందుకు కొత్త రూట్ ఎంచుకున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దులను వాడుకున్నారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా 'జనతా పై' అనే ప్రాంతం నుంచి గంజాయిని బయలుదేరారు. అక్కడి నుంచి ఆంధ్రాలోని ముంచంగిపుట్టు మీదుగా రవాణా చేస్తున్నారు. ఏపీ సరిహద్దులు దాటుకుని మళ్లీ ఒడిశాలోని జైపూర్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ గీశారు. దట్టమైన కొండ మార్గాలను ఆసరాగా చేసుకుని ఓ బొలెరో వాహనంలో సరకును తరలిస్తున్నారు.స్మగ్లర్లు ఎంత పకడ్బందీగా ప్లాన్ చేసినా పోలీసుల నిఘా ముందు తేలిపోయారు. పోలీసులకు గంజాయి రవాణాపై ముందస్తు సమాచారం అందింది. ఎన్‌సీబీ విశాఖ డివిజన్ ఎస్పై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. స్మగ్లర్ల కదలికలను పసిగట్టేందుకు టెక్నాలజీని వాడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వారి కాల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. వారు కచ్చితంగా ఎక్కడున్నారో గుర్తించి, బూసిపుట్టు వద్ద వాహనాన్ని అడ్డగించి సరకును సీజ్ చేశారు.ఈ మెరుపు ఆపరేషన్‌లో బొలెరో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు ఆంధ్రాకు చెందిన వారు కాగా, మరొకరు ఒడిశాకు చెందిన వ్యక్తి. ఆంధ్రాకు చెందిన గోపాలు, అనంతరామ, అలాగే ఒడిశాకు చెందిన కరణ్ అనే నిందితులను అరెస్టు చేశారు. వాహనంలో ఉన్న గంజాయిని తూకం వేయగా అది 1,125 కిలోలు ఉన్నట్లు తేలింది. కిలో గంజాయి విలువ రూ.50 వేల చొప్పున లెక్కిస్తే, మొత్తం సరకు విలువ రూ.5.62 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు అంచనా వేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపింది. ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు 'ఈగల్ టీమ్స్'ను ప్రత్యేకంగా రంగంలోకి దించింది. విశాఖ, అల్లూరి జిల్లాల ఏజెన్సీలో గంజాయి సాగును కంప్లీట్‌గా ధ్వంసం చేసింది. ఏపీలో గంజాయి దొరకడం కష్టంగా మారడంతో స్మగ్లర్లు పక్క రాష్ట్రమైన ఒడిశా వైపు చూస్తున్నారు. అక్కడి నుంచి దొంగచాటుగా ఏపీ బార్డర్ మీదుగా రవాణా చేస్తూ పట్టుబడుతున్నారు.గంజాయి స్మగ్లర్లు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు వాడుతున్నారు. గతంలో మొక్కలు, ఆకుల రూపంలో గంజాయిని తరలించేవారు. కానీ ఇప్పుడు మరింత అడ్వాన్స్ అయ్యి గంజాయిని ద్రవరూపంలోకి మారుస్తున్నారు. తద్వారా తనిఖీల్లో పోలీసుల కళ్లు గప్పాలని చూస్తున్నారు. ఏపీలో సాగును నిర్మూలించినా, ఒడిశా నుంచి వస్తున్న సరకును ఆపడానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం అవసరమని అధికారులు భావిస్తున్నారు.పట్టుబడిన సరకును ఒడిశాలోని జైపూర్‌కు తీసుకెళ్తున్నట్లు విచారణలో తేలింది. దీంతో జైపూర్‌లో ఉన్న అసలు కొనుగోలుదారులను పట్టుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. వారెవరు అనే దానిపై ఆరా తీస్తున్నారు. జైపూర్‌లోని ముఠా సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంతర్రాష్ట్ర ముఠాల ఆటకట్టించే వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఎన్‌సీబీ అధికారులు స్పష్టం చేశారు.

# కుక్కల క్షవరానికి రూ.5 కోట్ల స్థలం కేటాయింపు

**అధికారుల తీరుపై విమర్శల వెల్లువ**

**వేలం లేకుండానే పెట్‌ఫోక్ సంస్థకు ఖరీదైన స్థలం కేటాయింపు**

**రూ.కోట్లు విలువైన భూమిని నామమాత్రపు అద్దెకే కేటాయించారని ఆరోపిస్తున్న స్థానికులు**

**కుక్కలతో దారి మొత్తం నిండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న వాకర్లు**



సాధారణంగా ఏదైనా సంస్థకు సర్కారు భూమిని కేటాయించాలంటే ఆ ఆర్గనైజేషన్ సమాజసేవ చేస్తున్నదై ఉండాలి. లేదా ఏదైనా ప్రయోగాత్మక ప్రాజెక్టును చేపడుతుండాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం కేబీఆర్ పార్కు గేటు నంబర్ 5 వద్ద ఖరీదైన స్థలాన్ని కుక్కలకు క్షవరం చేసే పెట్ ఫోక్ అనే సంస్థకు కేటాయించింది. అది కూడా నామమాత్రపు రెంట్‌కు. పార్కు ఎదురుగా ఉన్నటువంటి ప్రైవేటు భవనాలు చదరపు అడుగుకు రూ.200 నెలవారీ అద్దెను వసూలు చేస్తుండగా, బల్దియా మాత్రం 900 చదరపు అడుగుల స్థలాన్ని నెలకు రూ.15000 అద్దె చొప్పున ఏడాది కాలానికి కేటాయించింది.కేబీఆర్ పార్కు నడకదారి పొడవునా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటికే దుకాణాలను ఏర్పాటు చేసింది. వేలంలో ముందుకొచ్చినవారికి ఆయా దుకాణాలను లీజ్ పద్ధతిలో ఇచ్చింది. అయితే, వేలం నిర్వహిస్తే ఎక్కువ అద్దె అవుతుందన్న ఉద్దేశంతో పెట్‌ఫోక్ అనే సంస్థకు మేలు చేసేందుకు అధికారులు అడ్డదారి తొక్కారు. స్పెషల్ ఆఫీసర్ జయేశ్‌రంజన్ అధ్యక్షతన ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో జరిగిన స్థాయీ సంఘం సమావేశంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ భూ కేటాయింపు తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్నారు. దీనిపై కమిషనర్‌ను వివరణ కోరగా తీర్మానానికి స్థాయీ సంఘం అనుమతి ఉందని పేర్కొన్నారు. టెండరు నోటిఫికేషన్ ఇచ్చి బహిరంగ వేలం ద్వారా కేటాయించాలనే నిబంధనను ఎందుకు పాటించలేదని అడగ్గా ఆయన సమాధానం దాటవేశారు. పెంపుడు కుక్కలకు క్షవరం, మసాజ్ సేవలందించే సంస్థకు కాలిబాట పక్కన రూ.5 కోట్ల విలువైన స్థలాన్ని కేవలం నామమాత్రపు అద్దెకు కేటాయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ కేంద్రానికి వచ్చే కుక్కలతో దారి మొత్తం నిండిపోతుందని వాకర్లు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.జీహెచ్‌ఎంసీ పాలకమండలి గడువు ఫిబ్రవరి 11వ తేదీన పూర్తయింది. అప్పటివరకు మేయర్, కార్పొరేటర్ల అధ్యక్షతన వారానికోసారి స్థాయీ సంఘం మీటింగ్ జరిగేది. అభివృద్ధి పనులు, ఇతరత్రా ముఖ్యమైన ప్రతిపాదనలను చర్చించి ఆమోదించేవారు. ఆయా తీర్మానాలను బహిరంగంగా వెల్లడించేవారు. పాలకమండలి పదవీకాలం ముగిశాక అధికారులే సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. పాలకమండలి పదవీకాలం పూర్తవ్వడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో జరిగిన స్థాయీ సంఘం సమావేశం తీర్మానాలను 3 కార్పొరేషన్లు గుట్టుగా ఉంచుతున్నాయి. కేబీఆర్ పార్కు వద్ద జరిగిన భూకేటాయింపు అలాంటి తీర్మానంలో భాగమేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూకేటాయింపులు, పలు అభివృద్ధి పనుల విషయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి.

# ఇక రాష్ట్రవ్యాప్తంగా వెదురు వనాలు!

**పంట మార్పిడిలో భాగంగా ప్రభుత్వ నిర్ణయం**

**30 జిల్లాల్లో 2,355 ఎకరాల్లో సాగు**

**50 శాతం సబ్సిడీతో మొక్కల పంపిణీ**

**డిమాండ్ పెరిగితే మరిన్ని ఎకరాలకు సాయం**

**విస్తృత వినియోగంలో వెదురుగుజ్జు**

**రాష్ట్రవ్యాప్తంగా వెదురు పెంపకం**



ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు ముందుగానే హెచ్చరించారు. దానికి తగినట్టుగానే రాష్ట్రంలో ఇంకా వర్షాలు విస్తరించలేదు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు నమోదు అవుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పంటల మార్పిడిపై కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో రైతులకు నష్టం రాకుండా ఉంటుందని భావిస్తోంది.పంటల మార్పిడి కింద రాష్ట్రవ్యాప్తంగా రైతులందరూ వెదురు వనాల్ని పెంచాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ 30 జిల్లాల్లో 2,355 ఎకరాల్లో వెదురు చెట్ల పెంపకానికి అనుమతినిచ్చింది. రైతులకు 50 శాతం సబ్సిడీతో మొక్కలను పంపిణీ చేయాలని సూచించింది. హైదరాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కొన్ని కారణాల వల్ల ఆ పంటను మినహాయించారు.అయితే ప్రభుత్వం సూచనల మేరకు ఉద్యానవన శాఖ కూరగాయలు, పండ్లు, పూలతోటలు, పామాయిల్‌తో పాటు వెదురువనాల పెంపకానికి ప్రతిపాదనలు సమర్పించింది. వాటిని పరిశీలించిన ప్రభుత్వం మొదటగా వెదురు వనాల సాగుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆదిలాబాద్ జిల్లాలో 800 ఎకరాలు, నారాయణపేటలో 200, జనగామ, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 150 ఎకరాల వరకు సబ్సిడి అందించనున్నారు. ఇక రంగారెడ్డిలో 100 ఎకరాలు, ఇతర జిల్లాల్లో అంతకంటే తక్కువ విస్తీర్ణంలో పెంపకానికి సబ్సిడీ ఇవ్వనున్నారు. డిమాండ్ వస్తే మరిన్ని ఎకరాలకు సాయం అందిస్తారు.ఎకరం పొలంలో వెదురు పెంపకానికి 160 మొక్కలు అవసరం పడతాయి. వీటికి రూ.48 వేల వరకు ఖర్చు అవుతుంది. ఒకవేళ పెంపకం చేయాలనుకుంటే ఉద్యాన శాఖ అధికారుల వద్ద పేరు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత మొక్కల్ని కొనుగోలు చేసుకోవాలి. మొక్కలను కొనే రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ కింద రెండేళ్లలో రూ. 24 వేలు చెల్లిస్తుంది. మొదట మొక్కలు నాటే సమయంలో రూ. 15 వేలు ఇస్తారు. ఆ తర్వాత రెండో ఏడాదికి వాటి పెంపకాన్ని పరిశీలించి మరో రూ.9 వేలు అందిస్తారు. అయితే ఈ మొక్కలను నేరుగా పొలంలోనే గాక పొలం గట్లపై పెంచినా 50 శాతం సబ్సిడీని అందిస్తుంది.ఈ వెదురు మొక్కలు నాలుగు సంవత్సరాల్లో 5 మీటర్లు పెరిగి కోతకు వస్తాయి. ఆ తర్వాత వాటిని రైతులు అమ్ముకోవచ్చు. ఎకరానికి 20-30 టన్నుల చొప్పున 15 ఏళ్ల పాటు పంట దిగుబడి వస్తుంది. ప్రస్తుతం వీటి ధర రూ. 5 వేల నుంచి రూ. 9 వేల వరకు ఉంది. ఈ విధంగా చూసుకుంటే రూ.లక్షకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం వెదురుగుజ్జును విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ వెదురుగుజ్జును కాగితాలు, టిష్యూపేపర్లు, బల్లలు, కుర్చీలు, మంచాలు, చాపలు, స్టాండ్లు, తలుపులు, కిటికీలు, ఫ్రేములతో పాటు దుస్తులు, టవల్స్, కళాఖండాలకు ఉపయోగిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుటీర, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కింద వెదురు శుద్ధి, ఉత్పత్తి యూనిట్ల స్థాపించాలని చూస్తోంది. ఇలా చేయటం వల్ల రైతులకు, మహిళా సంఘాలకు లాభదాయకంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

వార్త వేకువ

సోమవారం 22 - 06 - 2026

## వావ్.. తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా..? వెంటనే మొదలు పెట్టేయండి మరీ..!




ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

## బీర్, విస్కీ తాగుతూ ఇలాంటి ఫుడ్ తింటున్నారా..? అయితే, మీ ఆరోగ్యానికి యమ డేంజర్..



మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రస్తుత రోజుల్లో మద్యం అలవాటు ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తుటారు చాలా మంది. పార్టీలు, విందు, వినోదం, విషాదం సందర్భం ఏదైనా సరే..ముందు మందు ఉండాల్సిందే. మద్యం అలవాటు అనేది ఇప్పుడు చాలా మందికి ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, మద్యం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా చాలా మంది దీనికి బానిసలుగా మారుతున్నారు. ఇకపోతే, మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించే సమయంలో కొందరు పాలు తాగుతూ ఉంటారు. నిజానికి ఇలా చేయడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరికొంతమంది పాలతో తయారు చేసిన పదార్థాలను కూడా తింటూ ఉంటారు. ఇలాంటివి తినడం కూడా ఆరోగ్యానికి మంచికాదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగుతున్న సమయంలో ఇలాంటివి తినటం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, మద్యం తాగేటప్పుడు, ద్రాక్ష పండ్లను కూడా అస్సలు తినవద్దు అని చెబుతున్నారు. మద్యం తాగుతూ ఎట్టి పరిస్థితుల్లో జీడిపప్పుతో తయారుచేసిన ఆహారాలు, వేరుశనగలను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇలాంటివి తినడం వల్ల గ్యాస్టిక్ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మరి కొంతమంది అయితే మందు తాగే క్రమంలో వేయించిన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటారు.. ఇలాంటి ఆహారాల వల్ల మరిన్ని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్టే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు మందు తాగే వారు తప్పకుండా వీటిని దృష్టిలో పెట్టుకొని తినకుండా ఉండడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## గులకరాళ్లపై వాకింగ్ చేస్తే ఇన్ని లాభాలా..? ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? ఇటీవలి కాలంలో ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. మంచి ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటుగా వ్యాయామం, ధ్యానం, యోగ వంటివి కూడా అలవాటు చేసుకుంటున్నారు. రోగాల బారిన పడకుండా ఉండేందుకు మరికొందరు వాకింగ్, జిమ్ కి వెళ్లి రకరకాల వర్కౌట్స్ చేస్తున్నారు. కానీ, ఎక్కువ మంది మాత్రం వ్యాయామం కోసం వాకింగ్ చేస్తుంటారు. ఇలా వాకింగ్‌లో కొంత మంది చాలా వేగంగా నడుస్తారు. మరి కొంత మంది చాలా నెమ్మదిగా నడుస్తుంటారు. ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? వాకింగ్‌లో అనేక పద్ధతులు ఉన్నాయి. అయితే, గులకరాళ్లపై కాళ్లకు చెప్పులు లేకుండా నడవటం వల్ల మనం ఊహించని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గులక రాళ్లపై నడక వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీంతో శరీరంలోని విషాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఇది సాధారణంగా వ్యాయామంలా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజువారీ గులకరాళ్ళతో నడవడం వల్ల వృద్ధులలో రక్తపోటు తగ్గుతుంది. గులకరాళ్లపై నడిస్తే బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. గులకరాళ్లపై ఎలాంటి చెప్పులు, షూస్ లేకుండా నడవడం వల్ల పాదాల్లోని నాడీ ముద్రలను ఉత్తేజితం చేసి రక్త ప్రసరణను పెంచుతుంది. పాదాల నొప్పులు, మోకాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. రుమాటిక్ వ్యాధులను నివారిస్తుంది. ఇది ఒక విధంగా ఎలాంటి ఖర్చు లేకుండా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రకృతి వైద్యంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి, అందుబాటులో ఉన్నవారు ప్రతి రోజు 10 నిమిషాలు గులకరాళ్లపై నడవటం అలవాటు చేసుకోవటం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## లీచీ ఇలా తిన్నారంటే అసలుకే ఎసరు ఖాయం..! ఖాళీ కడుపుతో అస్సలొద్దు..



అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు. చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు.

లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు. లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు.



# "సంతాన లేమి సమస్యలు"

ప్రస్తుతం చాలా మంది ఉన్నత చదువులు చదువుతున్నారు. ఉద్యోగాలు చేస్తూ, ఉన్నత పదవులు అందుకుంటున్నారు. ఇలా చదువులు, కెరీర్ ధ్యాసలో పడటం వల్ల పెళ్లి ఆలస్యంగా చేసుకుంటున్నారు. ఒకవేళ చేసుకున్న తర్వాత సంతానం కనటాన్ని వాయిదా వేసుకుంటున్నారు. జీవితంలో స్థిరపడ్డ తర్వాతే పిల్లలను కనాలని భావిస్తున్నారు. తర్వాత సంతానం కలగక డాక్టర్లు, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. మరి, ఈ పరిస్థితికి కారణలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావటం, భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుండటం, పిల్లలను కన్న తర్వాత వారి ఆలనా పాలనా చూసుకునేవారు ఇంట్లో లేకపోవటం వంటివీ ఇలాంటి నిర్ణయం తీసుకోవటానికి పురికొల్పుతున్నాయం టున్నారు నిపుణులు. కెరీర్ పరంగా ఇది మంచిదే కావొచ్చు కానీ, ఆలస్యమవుతున్నకొద్దీ గర్భం ధరించటం కష్టమవ )తుందని వివరిస్తున్నారు. రెండు మూడేళ్లు ప్రయత్నిస్తున్నా గర్భం ధరించకపోతే దంపతులు కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడినీ ఎదుర్కోవాల్సి వస్తుంటుందని హెచ్చరిస్తున్నారు. ఇది ఆందోళనకు దారితీయటమే కాదు, సంతానం కలగటంలోనూ ఇబ్బందులకు దారితీస్తుందని పేర్కొంటున్నారు.

**రోజూ ఎన్ని లీటర్ల నీరు తాగాలి? - మోతాదుకు మించి తాగితే ఏమవుతుంది? నిపుణుల ఆన్సర్ ఇదే!**

**ఆ దశ పరిమితమే :** మహిళల్లో సంతానం కలిగే దశ పరిమితం అని అంటున్నారు నిపుణులు. రజస్వల నుంచే ఇది మొదలైనప్పటికీ తొలినాళ్లలో అండం సరిగా విడుదల కాదని, నెలసరీ సక్రమంగా అవదని చెబుతున్నారు. అంటే, రెండు మూడేళ్ల తర్వాతే సంతానం కలిగే అవకాశముంటుందని వివరిస్తున్నారు. అంతేకాకుండా, మహిళల్లో సంతానం కలిగే అవకాశం 32 ఏళ్ల నుంచీ తగ్గుతూ వస్తుంటుందని, ఇది 37 ఏళ్లు తర్వాత గణనీయంగా పడిపోతుందని పేర్కొంటున్నారు. 40 ఏళ్ల వయసులోపు అండాశయాలు పనిచేయడం మానేస్తాయనిఅధ్యయనం పేర్కొంది.అదే, మగవారికి ఏ వయసులోనైనా సంతానాన్ని కనే సామర్థ్యముంటుందని భావిస్తుంటారని, ఇది నిజం కాదని అంటున్నారు. మగవారికీ వయసు మీద పడుతున్న కొద్దీ సంతానం కలిగే సామర్థ్యం తగ్గుతూ వస్తుందని, వీర్యం నాణ్యత, శుక్రకణాల సంఖ్య 35 ఏళ్ల తర్వాత తగ్గుముఖం పడుతుందని తెలియజేస్తున్నారు.

**ముందు నుంచే హెచ్చరికలు :** సంతానలేమితో బాధపడే మహిళల్లో రజస్వల నాటి నుంచే కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో నెలసరి



సక్రమంగా రాకపోవచ్చని, చాలా త్వరగా కానీ, మరీ ఆలస్యంగా కానీ అవచ్చని చెబుతున్నారు. కొంత మందికి నెల కన్నా ఎక్కువ సమయం పట్టొచ్చని, మరికొందరికి కొన్ని నెలల తర్వాతా నెలసరి రావొచ్చని పేర్కొంటున్నారు. ఒకసారి రుతుక్రమం మొదలైతే ఎక్కువ కాలం కొనసాగొచ్చని తెలియజేస్తున్నారు.ఇన్సులిన్ నిరోధకత, ఊబకాయం, ముఖం లేదా శరీరంపై అసాధారణ జుట్టు పెరుగుదల, మొటిమలతో సంబంధం కలిగి ఉంటుందని అధ్యయనం పేర్కొంది. ఇలాంటి సమస్యలకు ప్రధానంగా హార్మోన్ల సమతుల్యత లోపించటం దోహదం చేస్తుందంటున్నారు. అండాశయాల్లో నీటితిత్తులు, అండం సరిగా విడుదల కాకపోవటం, చిన్నవయసులోనే అండాశయాలు పనిచేయటం మానెయ్యొచ్చని తెలియజేస్తున్నారు. ఇలాంటి సమస్యలకు చాలావరకూ రక్త పరీక్షలు, స్కానింగ్‌తో గుర్తించవచ్చని సూచిస్తున్నారు.

**ఇతర సమస్యలూ కూడా :** హార్మోన్ల మోతాదులు మామూలుగా ఉన్నా కూడా కొన్ని అవయవ సమస్యలూ సంతానం కలగటంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందులో గర్భాశయం లోపలి పొరలు అయినా ఎండోమెట్రియం గర్భసంచి వెలుపలా పెరుగుతుందని, ఇది అండాశయాలను దెబ్బతీయొచ్చు, ఫెలోపియన్ గొట్టాలు మూసుకునేలా చేయొచ్చని వివరిస్తున్నారు. కొందరిలో కడుపులో వచ్చే క్షయ, కటిభాగంలో వచ్చే ఇతరత్రా సమస్యలూ గర్భధారణకు ఇబ్బంది కలిగించొచ్చని, మరికొందరిలో పుట్టుకతోనే గర్భాశయంలో లోపాలు ఉండొచ్చని పేర్కొంటున్నారు. స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థలో అండాశయాలు, గర్భాశయం, ఫెలోపియన్ నాళాలు, ఎండోక్రైన్ వ్యవస్థ వంటి అనేక రకాల అసాధారణతల వల్ల వంధ్యత్వం సంభవించవచ్చని అధ్యయనం పేర్కొంది.

**మగవారిలో ఇలా :** మగవారిలో క్రోమోజోమ్?ల లోపాలు, వృషణాలు కిందికి దిగకపోవటం, వృషణాల ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలు సంతానం కలగకపోవటానికి దారితీయొచ్చని నిపుణులు చెబుతున్నారు. వరిబీజం కూడా ఒక కారణం అంటున్నారు. అంతేకాకుండా, మద్యం తాగటం, సిగరెట్లు కాల్చటం, మాదక ద్రవ్యాల వ్యసనం వంటివీ వీర్యం నాణ్యత, పనితీరును దెబ్బతీయొచ్చని హెచ్చరిస్తున్నారు.

**ఉమ్మడిగా :** మహిళలు, పురుషులోనూ డయాబెటిస్, ఇతర దీర్ఘకాల సమస్యలూ సంతానలేమికి కారణమవుతుంటాయని నిపుణులు అంటున్నారు. అలాగే, ఒబెసిటీ కూడా పెద్ద ముప్పు కారకంగా చెబుతున్నారు. పురుగుమందులు, ప్లాస్టిక్స్,? వాహనాల నుంచి వెలువడే పొగ వంటి పర్యావరణ అంశాలూ సంతానం కలగకపోవటానికి దారితీస్తుంటాయని వివరిస్తున్నారు.

**చికిత్స శాస్త్రీయంగానే :** గర్భధారణకు ప్రయత్నిస్తున్నా సంతానం కలగకపోవటం మనసును కలచివేస్తుందని, కుంగుబాటుకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. ఐవీఎఫ్ వంటి పద్ధతులు ఎంతో మేలు చేస్తాయని, ఆయా వ్యక్తులకు అనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. భార్యాభర్తలు ఒకరినొకరు నిందించుకోకుండా కలిసికట్టుగా ప్రయత్నిస్తే సంతానభాగ్యాన్ని పొందటం పెద్ద కష్టమేమీ కాదంటున్నారు.

**ఎప్పుడు సమస్య :** సంతానం కోసం నిజంగా, తరచూ ప్రయత్నిస్తున్నప్పటికీ ఏడాది దాటినా గర్భం ధరించకపోతే సంతానలేమి సమస్యగా పరిగణిస్తారని అంటున్నారు నిపుణులు. దీనికి కారణం సుమారు 15 శాతం మహిళల్లో ఉంటే, దాదాపు 15 శాతం మగవారిలో ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇద్దరినీ కలిపితే 15 శాతం వరకూ కారణం కనిపిస్తుందని తెలియజేస్తున్నారు. కొన్ని సార్లు ఎలాంటి కారణం లేకపోయినా సంతానం కలగకపోవచ్చని సూచిస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## న్యాచురల్ బ్రహ్మాస్త్రం.. చిన్న ముక్క తిన్నా చాలు.. చింతలేకుంగా జీవించొచ్చట..

అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. ఇంకా అల్లం నీటిని త్రాగడం లేదా హెర్బల్ టీ, మామూలు టీతో రెగ్యులర్ గా తీసుకోవచ్చు.. వాస్తవానికి మసాలా దినుసు అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన భాగం.. అల్లం సహాయంతో అనేక రకాల వంటకాల రుచిని పెంచవచ్చు.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.. శరీరాన్ని రిపేర్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు వివరిస్తున్నారు. అల్లం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి..? ఆయర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ కథనంలో తెలుసుకోండి..



### అల్లంలో ఎన్నో పోషకాలు..

అల్లంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాల మంది.. దీంతోపాటు విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉన్నాయి..

### అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..

1. అల్లంలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.. దీని కారణంగా జీర్ణక్రియ ప్రక్రియ సజావుగా సాగడంతోపాటు.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది.

2. అల్లం విటమిన్ సి కి మంచి మూలం.. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.

3. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.

4. అల్లం క్రమంగా తినడం వల్ల.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.

5. అల్లం వేడిని ఉత్పత్తి చేసి.. జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది.

6. అల్లం రెగ్యులర్ గా తీసుకోవడం మంచిది.. ఇది మధుమేహ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

7. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.


8. అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వంటి మానసిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

9. ఉదయాన్నే అల్లం లేదా అల్లం నీటిని తీసుకోవడం చాలా మంచిది

10. అయితే.. అల్లం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే.. అల్లం తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

# రూట్ మార్చిన ఇండియా- గల్ఫ్ దేశాల్ని కాదని అమెరికా నుంచి దిగుమతి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల సమయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారత్– గల్ఫ్ దేశాలను కాదని అమెరికా నుంచి ఎల్పీజీ దిగుమతి– అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్ప టికీ కీలకంగా వ్యవహరించిన ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తున్న తరుణంలో భారత్ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వంటగ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా గల్ఫ్ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ దిగుమతులను భారీగా వైవిధ్యీకరించింది. అమెరికా, ఇరాన్ వంటి దేశాల నుంచి దిగుమతులను ముమ్మరం చేసింది. అదే సమయంలో, అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ దేశీయంగా సామాన్యుడిపై భారం పడకుండా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఆ నష్టాన్ని తామే భరించాయి.



### '90 శాతం గల్ఫ్ దేశాల నుంచే'

గతంలో భారత్ తన ఎల్పీజీ దిగుమతుల్లో దాదాపు 90 శాతం కేవలం గల్ఫ్ దేశాల నుంచే పొందేది. అయితే అక్కడ యుద్ధ వాతావరణం నెలకొనడంతో, సరఫరా దెబ్బతినకుండా ఉండేందుకు భారత్ తన దిగుమతుల వ్యూహాన్ని మార్చింది. ప్రముఖ రేటింగ్ సంస్థ 'క్రిసిల్' నివేదిక ప్రకారం, ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా నుంచి భారత్ కేవలం 8 శాతం ఎల్పీజీని దిగుమతి చేసుకోగా, ఏప్రిల్ నాటికి అది ఏకంగా మూడో వంతుకు అంటే సుమారు 33 శాతానికి పెరిగింది. 2025 చివరలో అమెరికాతో కుదుర్చుకున్న 2.2 మిలియన్ టన్నుల సరఫరా ఒప్పందం ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు ఎంతగానో అండగా నిలిచింది. ఇండస్ట్రియల్ వినియోగదారులు ధరల భారం భరించలేక కేవలం అమెరికా మాత్రమే కాదు, చాలా కాలం తర్వాత ఇరాన్ కూడా మళ్లీ భారత్ దిగుమతుల జాబితాలోకి చేరింది. ఏప్రిల్ దిగుమతుల్లో ఇరాన్ వాటా 6 శాతంగా నమోదైంది. వీటితో పాటు అర్జెంటీనా, చిలీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి సుదూర దేశాల నుంచి కూడా భారత్ ఎల్పీజీని సేకరించింది. అయితే ఈ సుదూర ప్రయాణాల వల్ల రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. పశ్చిమాసియాలో సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా ఎల్పీజీ ధరలు ఆకాశాన్నంటాయి. భారత దిగుమతులకు ప్రామాణికమైన 'సౌదీ అరామ్‌కో కాంట్రాక్ట్ ప్రైస్' ఫిబ్రవరి నుంచి జూన్ మధ్య ఏకంగా 46 శాతం పెరిగింది. ధరల పెరుగుదల, పరిమిత లభ్యత కారణంగా భారత్‌లో ఎల్పీజీ వినియోగం కూడా తగ్గింది. ఫిబ్రవరిలో 3.2 మిలియన్ టన్నులుగా ఉన్న వినియోగం, ఏప్రిల్‌లో 2.47 మిలియన్ టన్నులకు పడిపోయింది. ముఖ్యంగా మార్కెట్ ధరలతో ముడిపడి ఉన్న కమర్షియల్, ఇండస్ట్రియల్ వినియోగదారులు ధరల భారం భరించలేక వాడకాన్ని తగ్గించుకున్నారు.

### ధరలు పెరిగినప్పటికీ భారం మాత్రం!

అంతర్జాతీయంగా 46 శాతం ధరలు పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై ఆ భారాన్ని పడనీయలేదు. ఢిల్లీలో 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధర కేవలం 10 శాతం మాత్రమే పెరిగింది. దీనివల్ల ప్రభుత్వ రంగ చమురు సంస్థలపై తీవ్ర ఆర్థిక భారం పడింది. ఒక్క మే నెలలోనే ఢిల్లీలో ప్రతి డొమెస్టిక్ సిలిండర్‌పై చమురు సంస్థలకు 651 రూపాయల నష్టం వాటిల్లింది. మార్చి నుంచి మే వరకు కేవలం మూడు నెలల కాలంలోనే ఈ సంస్థలు దాదాపు 22 వేల కోట్ల మేర నష్టాలను భరించాల్సి వచ్చింది.

### నిపుణులు ఏమంటున్నారంటే!

ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, ప్రధాన వాణిజ్య మార్గాలు పునఃప్రారంభం అవుతుండటంతో అంతర్జాతీయంగా ఎల్పీజీ ధరలు తగ్గుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ తాజా సంక్షోభం భారతదేశానికి ఒక పెద్ద పాఠం నేర్పింది. భవిష్యత్తులో ఇలాంటి భౌగోళిక రాజకీయ ఆటంకాలు ఎదురైనా తట్టుకునేలా దిగుమతులను ఒకే ప్రాంతం నుంచి మరిన్ని దేశాలకు విస్తరించుకోవడం, దేశీయంగా ఉత్పత్తిని పెంచుకోవడం ఎంత కీలకమో ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# జీతం వచ్చిన వెంటనే ఈ "7 పనులు" చేయండి! - భవిష్యత్‌లో అప్పులకు 'నో' ఛాన్స్!




నెలాఖరులో జీరో అవ్వకుండా ఉండాలంటే – "శాలరీ" రాగానే ఈ 7 సూత్రాలు పాటించాల్సిందే అంటున్న నిపుణులు!

జాబ్ చేస్తున్న ఎంతో మందికి జీతమే ఆధారం. చాలా తక్కువ మందికి మాత్రమే ఇతర ఆదాయ మార్గాలు ఉంటాయి. కరెంట్ బిల్లు నుంచి ఇంటి రెంట్ వరకు చాలా బిల్స్ శాలరీతోనే కట్టాల్సి ఉంటుంది. దాంతో ఎక్కువ మంది ఉద్యోగుల అకౌంట్‌లో శాలరీ ఇలా రాగానే అలా అయిపోతుంది. అందువల్ల నెలాఖరులో ఖర్చులకు డబ్బులు ఉండవు. మీ జీతం కూడా అలా అకౌంట్‌లో పడగానే ఇలా ఖర్చయిపోతుందా శాలరీ ఎంత వచ్చినా నెలాఖరుకు పైసా చేతిలో ఉండట్లేదా ఈసారి అలా జరగకుండా ఉండాలంటే ఈ 7 సూత్రాలు పాటించండని సలహా ఇస్తున్నారు ఆర్థిక నిపుణులు. మరి, అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఈ నెల ఎంత జీతం వచ్చింది. ఎంత సేవ్ చేశాం. ఎక్కడ ఎక్కువగా ఖర్చు చేశాం. ఇలా రివ్యూ ఇచ్చుకుంటే నెక్స్ట్ మంత్‌లో డబ్బులు వేస్ట్ చేయకుండా జాగ్రత్త పడొచ్చని సూచిస్తున్నారు నిపుణులు. ఉదాహరణకు, మీరు ఒక నెలలో రెస్టారెంట్లకు ఎక్కువ ఖర్చు చేసినట్లయితే, నెక్స్ట్ మంత్‌లో ఆ ఖర్చును తగ్గించుకోవచ్చు. జీతంలో ముందు సేవింగ్స్‌కే ప్రియారిటీ ఇవ్వండి. శాలరీ ఎంత ఉన్నా అందులో నుంచి కనీసం 10 నుంచి 20 శాతం కచ్చితంగా సేవ్ చేసేలా ప్లాన్ చేసుకోండి. వీలైతే ఎక్కువ రిటర్న్‌లు వచ్చేలా పెట్టుబడి పెట్టడం చేయండని చెబుతున్నారు. శాలరీ పడగానే విద్యుత్, ఇంటర్నెట్, ఈఎంఐ కట్టడం చేస్తే లేట్ ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదు. దాంతో స్ట్రెస్ కూడా తగ్గుతుంది. అలాగే స్కిల్ పెంచుకునేలా ఏవైనా కోర్సులపై కొంత మొత్తం ఖర్చు చేయడం మంచిదంటున్నారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యల కోసం ముందుగానే కొంత మొత్తాన్ని దాచి పెట్టుకోవాలి. ఇది ఫ్యూచర్‌లో అత్యవసరంగా తలెత్తే ఆర్థిక సమస్యల నుంచి కాపాడుతుంది. వీలైతే ఆరు నెలల ఖర్చులకు సరిపోయేలా సేవ్ చేసుకుంటే ఇంకా మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. క్రెడిట్ కార్డుతో "క్యాష్" విత్‌డ్రా! – ఏ బ్యాంక్ ఎంత ఛార్జ్ చేస్తుందో పూర్తి సమాచారం కావాలా మీరు ఏదైనా అప్పు తీసుకున్నట్లయితే అందులో ముందుగా వడ్డీ ఎక్కువున్న వాటిని తీర్చేయాలి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్, పర్సనల్ లోన్స్ వంటివి త్వరగా క్లియర్ చేసుకోవాలి. వీలైతే 50, 30, 20 పర్సంట్ రూల్‌ను ఫాలో అవ్వాలి. అంటే, 50 శాతం అవసరాలకు, 30 శాతం మన ఖర్చులకు, 20 శాతం పొదుపు, పెట్టుబడులకు శాలరీని డివైడ్ చేసుకుంటే మనీ సేవ్ అవుతుందంటున్నారు. ఒకవేళ మీరు ఏదైనా ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నట్లయితే వాటిని చెక్ చేయాలి. అంటే, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ రెన్యువల్ తేదీలు, అందులో కవర్ అయ్యే వ్యాధులు, క్లెయిమ్ ప్రాసెస్, నామినేషన్ వివరాలను రెగ్యులర్‌గా చెక్ చేసుకోవాలి. కేవలం నెల జీతంపైనే ఆధారపడకుండా వేరే ఇన్‌కమ్ సోర్స్ వెతుక్కుంటే బెటర్. బిజినెస్, ఫ్రీలాన్సింగ్, ఆన్‌లైన్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్స్ వంటివి ప్లాన్ చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా అనుకోకుండా శాలరీ ఆగిపోయినప్పుడు కాస్త రిలీఫ్ ఉంటుందంటున్నారు. ఏదైనా ఉద్యోగం చేస్తూ ప్రతి నెలా శాలరీ వచ్చేవారు జీతం విషయంలో ఈ 7 సూత్రాలు పాటించడం ద్వారా భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు!

# "బిజినెస్ ప్లాన్" ఉందా - పూచీకత్తు లేకుండానే రూ.1.25 లక్షల లోన్!

### ఏదైనా వ్యాపారం ప్రారంభించాలనుకుంటున్నారా - షూరిటీ లేకుండా ఇలా "లోన్" పొందవచ్చు!



మన దేశంలో బ్యాంకులు, ఇతర బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు(ఎన్‌బీఎఫ్‌సీలు) రకరకాల లోన్లు ఇస్తుంటాయి. ఈ క్రమంలోనే చాలా మంది తమ తమ అవసరాలను బట్టి గోల్డ్ లోన్, హోమ్ లోన్ వంటివి తీసుకుంటుంటారు. అయితే, ఇలాంటి లోన్స్ ఏమైనా తాకట్టు పెడితేనే లభిస్తాయి. అయితే, కొంతమందికి బ్యాంకు క్రెడిట్ యాక్సెస్ ఉండదు. అలాగే, వార్షికాదాయం రూ.3 లక్షలు లేదా అంతకన్నా తక్కువగా ఉంటుంది. చిన్న చిన్న అవసరాలకు రుణాలు అవసరం పడుతాయి. అలాంటి సందర్భాల్లో వారి దగ్గర బ్యాంకుల్లో సెక్యూరిటీగా పెట్టడానికి నగలు, ఇతర ఆస్తులూ ఉండకపోవచ్చు. అలాంటి వారికోసమే "మైక్రో ఫైనాన్స్ రుణాలు" అందుబాటులో ఉన్నాయి. ఈ రుణాలను ఎలాంటి పూచీకత్తు లేకుండానే రూ.1.25 లక్షల వరకు పొందవచ్చు. మరి ఈ లోన్స్ ఎలా తీసుకోవాలి తిరిగి ఎలా చెల్లించాలి కాల పరిమితి ఎంత అర్హతలు ఏంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. చిన్న వ్యాపారులకు, పిల్లల స్కూల్ ఫీజులు, అత్యవసర పరిస్థితుల్లో డబ్బులు కావాలంటే ఈ మైక్రో ఫైనాన్స్ లోన్స్ తీసుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) రూల్స్ ప్రకారం ఈ రుణాలకు ఎలాంటి సెక్యూరిటీ, పూచీకత్తు అవసరం ఉండదు. మొత్తంగా రూ.1.25 లక్షల వరకు ఈ మైక్రో ఫైనాన్స్ లోన్ పొందవచ్చంటున్నారు నిపుణులు.

**కనీస లోన్ ఎంత**

మైక్రో ఫైనాన్స్ లోన్ కనీసం రూ.10 వేల నుంచి లక్షా 25 వేల రూపాయల వరకు ఇస్తారు. కొన్నిసార్లు ఈ లోన్ లిమిట్ కాస్త ఎక్కువగా కూడా ఉండొచ్చు. లోన్ టెన్యూర్ సాధారణంగా ఏడాది నుంచి మూడేళ్ల వరకు ఉంటుంది. ఒకవేళ లోన్ ముందుగానే చెల్లించాలనుకున్నా ఎలాంటి ప్రీ క్లోజర్ ఛార్జీలు ఉండవు. వారానికి, పదిహేను రోజులకు, నెలవారీగా లోన్ ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించే వెసులుబాటు ఉంటుంది. లోన్ మంత్లీ ఈఎంఐ కుటుంబ ఆదాయంలో 50శాతం మించకుండా చూసుకోవాలి.

**వడ్డీ రేట్ల సంగతేంటి**

మైక్రో ఫైనాన్స్ లోన్ల వడ్డీ రేట్లను రుణాలు ఇచ్చే సంస్థలే నిర్ణయిస్తాయి. అయితే, ఆర్‌బీఐ గైడలైన్స్ ఆయా సంస్థలు అధిక వడ్డీని వసూలు చేయడానికి వీలు లేదని పేర్కొంటున్నాయి. రిస్క్ నిధుల ఖర్చు, రిస్క్ ప్రీమియం, మార్జిన్ ఆధారంగా వడ్డీ రేట్లను ఆయా సంస్థల బోర్డ్ నిర్ణయిస్తుంది. ఈ వడ్డీ రేట్లు అత్యధికంగా 25 శాతం వరకు ఉంటాయని నివేదికలు చెబుతున్నాయి.

కోటీశ్వరులను చేసే సీక్రెట్ ఫార్ములా! - పవర్ ఇదే!

**లోన్స్ ఎవరు ఇస్తారు**

మైక్రో ఫైనాన్స్ లోన్స్ ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోని బ్యాంకులు, చిన్న తరహా బ్యాంకులు, ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు(బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు), ఎన్‌బీఎఫ్‌సీ–ఎమ్ఎఫ్ఐలు ఇస్తాయి. ఇవి మాత్రమే కాకుండా సహకార బ్యాంకులు, సహకార సంస్థలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఎన్‌జీఓలు, కమర్షియల్ పేమెంట్ బ్యాంకులు కూడా ఈ మైక్రో ఫైనాన్స్ రుణాలను ఇస్తాయని చెబుతున్నారు నిపుణులు.

**లోన్‌కు ఎవరు అర్హులు :**

మైక్రో ఫైనాన్స్ రుణాలు పొందాలంటే ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండాలి. ఈ లోన్ తీసుకోవాలనుకుంటున్న వారి వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షల కంటే తక్కువ ఉండాలి. అలాగే, అభ్యర్థి వయస్సు 18 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. లోన్ కావాల్సిన వ్యక్తికి క్లీన్ క్రెడిట్ కార్డు హిస్టరీ అవసరమనేది గుర్తుంచుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో వివిధ అవసరాల నిమిత్తం లోన్ కావాలనుకునే వ్యక్తి ఇలా సింపుల్‌గా రూ.1,12 లక్షల వరకు బ్యాంకు నుంచి రుణం పొందవచ్చని చెబుతున్నారు నిపుణులు.

# నిలకడగా బంగారం, వెండి ధరలు.. ప్రధాన నగరాల్లో రేట్లు ఇలా!

**భారత మార్కెట్లో స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు**

**హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం తులం రూ.1,46,080గా నమోదు**

**వెండి ధరలు కూడా నిలకడగానే**

**స్థానిక ఛార్జీల వల్ల ధరల్లో స్వల్ప మార్పులు**



దేశీయ బులియన్ మార్కెట్‌లో ఆదివారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగాయి. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, బలపడుతున్న డాలర్ విలువ, ముడి చమురు ధరల్లో మార్పుల నేపథ్యంలో పసిడి ధరల్లో పెద్దగా కదలికలు కనిపించలేదు. గత కొన్ని రోజులుగా తీవ్ర ఒడిదుడుకులకు లోనైన ధరలు నేడు నిలకడగా ఉండటంతో కొనుగోలుదారులకు స్వల్ప ఊరట లభించింది. ప్రధాన నగరాల్లోని ధరల వివరాలను పరిశీలిస్తే.. హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,080 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,33,900గా నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,46,230గా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,34,050 వద్ద ఉంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా నిలకడగానే ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, చెన్నై నగరాల్లో కిలో వెండి ధర రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,50,900గా ఉండగా, బెంగళూరులో రూ.2,50,000గా నమోదైంది. బంగారం కొనుగోలు చేసే ముందు స్థానిక నగల వ్యాపారుల వద్ద ధరలను సరిచూసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే, తయారీ ఛార్జీలు (మేకింగ్ ఛార్జీలు), స్థానిక పన్నుల కారణంగా తుది ధరలో స్వల్ప వ్యత్యాసాలు ఉండే అవకాశం ఉంటుంది.

# భారీ నష్టాల్లో చమురు సంస్థలు

**పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అమెరికా నుంచి భారీగా ఎల్పీజీ దిగుమతులు**

**అధిక ధరలతో దేశీయంగా భారీగా తగ్గిన ఎల్పీజీ వాడకం**

**గృహ వినియోగదారులకు స్వల్ప ఊరట**

**వాణిజ్య సిలిండర్లపై పెరిగిన భారం**

**ప్రభుత్వ చమురు సంస్థలకు మూడు నెలల్లో రూ. 22,000 కోట్ల నష్టాలు**




పశ్చిమాసియాలో ఇటీవల చెలరేగిన సంక్షోభం, భారతదేశ ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) దిగుమతి స్వరూపాన్నే మార్చేసింది. సంప్రదాయంగా గల్ఫ్ దేశాలపైనే 90 శాతం ఆధారపడిన భారత్, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో అమెరికా, ఇరాన్ సహా ఇతర దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది. ఈ వ్యూహాత్మక మార్పు సరఫరా భద్రతకు హామీ ఇచ్చినప్పటికీ, దేశీయంగా వినియోగం తగ్గడంతో పాటు ప్రభుత్వ రంగ చమురు సంస్థలపై భారీ ఆర్థిక భారం పడిందని క్రిసిల్ నివేదిక వెల్లడించింది. సంక్షోభం కారణంగా ఫిబ్రవరిలో కేవలం 8 శాతంగా ఉన్న అమెరికా నుంచి దిగుమతుల వాటా, ఏప్రిల్ నాటికి భారతదేశ మొత్తం ఎల్పీజీ దిగుమతుల్లో మూడో వంతుకు (దాదాపు 33శాతం) చేరింది. 2025 చివర్లో భారత్, అమెరికా మధ్య కుదిరిన 2.2 మిలియన్ టన్నుల వార్షిక సరఫరా ఒప్పందం ఇందుకు దోహదపడింది. ఈ ఒప్పందం మన దేశ వార్షిక దిగుమతి అవసరాల్లో 10 శాతాన్ని తీరుస్తుంది. చాలా కాలం తర్వాత ఇరాన్ నుంచి కూడా దిగుమతులు మొదలయ్యాయి. ఏప్రిల్‌లో ఇరాన్ వాటా 6 శాతంగా నమోదైంది. వీటితో పాటు అర్జెంటీనా, చిలీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి కూడా భారత్ ఎల్పీజీ కార్గోలను కొనుగోలు చేసింది. దిగుమతుల వైవిధ్యంతో సరఫరా భద్రత లభించినప్పటికీ, దీనికి దేశం భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సుదూర ప్రాంతాల నుంచి దిగుమతుల కారణంగా రవాణా ఖర్చులు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో దేశీయంగా వినియోగంపై తీవ్ర ప్రభావం పడింది. ఫిబ్రవరిలో 3.2 మిలియన్ టన్నులుగా ఉన్న ఎల్పీజీ వినియోగం, ఏప్రిల్‌కు 2.47 మిలియన్ టన్నులకు పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే మార్చి, ఏప్రిల్ నెలల్లో వినియోగం 13 శాతం చొప్పున తగ్గగా, మే నెలలో ఏకంగా 20శాతం క్షీణించింది. ధరల పెరుగుదల ప్రభావం వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులపై అత్యధికంగా పడింది. మార్కెట్ ఆధారిత ధరలు ఉండటంతో వారు వాడకాన్ని తగ్గించుకున్నారు. అయితే, గృహ వినియోగదారులకు ప్రభుత్వం పరిమితంగానే ధరలు పెంచడంతో వారి నుంచి డిమాండ్ నిలకడగానే ఉంది. సంక్షోభం కారణంగా భారత దిగుమతులకు ప్రామాణికమైన సౌదీ అరామ్కో కాంట్రాక్ట్ ధర ఫిబ్రవరి, జూన్ మధ్య 46 శాతం పెరిగింది. కానీ, దేశీయంగా ఢిల్లీలో 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధర సుమారు 10 శాతం పెరగగా, 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా 79 శాతం పైగా పెరిగింది. గృహ వినియోగదారులకు ఊరట కల్పించేందుకు ధరలను నియంత్రించడంతో ప్రభుత్వ రంగ చమురు సంస్థలు భారీ నష్టాలను చవిచూశాయి. క్రిసిల్ అంచనా ప్రకారం మే నెలలో ఒక్కో డొమెస్టిక్ సిలిండర్‌పై ప్రభుత్వ చమురు సంస్థలు రూ. 651 నష్టపోయాయి. ఈ లెక్కన మార్చి–మే మధ్య కాలంలో ఈ సంస్థలు భరించిన మొత్తం నష్టం సుమారు రూ. 22,000 కోట్లుగా ఉంది.



# సోషల్ మీడియాకు గుడ్‌బై చెప్పిన 'ఫంకీ' నటి.. కారణం ఇదే!



ప్రముఖ నటి కయాదు లోహర్ సోషల్ మీడియాకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. శరీరానికి ఎలా విశ్రాంతి అవసరమో మనసుకు కూడా అలాంటి బ్రేక్ కావాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులకు వెల్లడించింది. కొంతకాలం స్క్రీన్‌కు దూరంగా ఉంటూ నిజ జీవితంతో మమేకం కావాలని, తనతో తాను ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ఈ విషయంపై కయాదు ఇన్‌స్టాలో పోస్ట్ పెడుతూ.. "సోషల్ మీడియా నుంచి చిన్న అడుగు వెనక్కి వేస్తున్నాను. కొన్నిసార్లు మనం శరీరానికి ఇచ్చే విశ్రాంతి మనసుకు కూడా అవసరం. నేను కాస్త నెమ్మదించి, డిస్‌కనెక్ట్ అవ్వాలని, స్క్రీన్‌కు అవతల ఉన్న జీవితంతో, నాతో నేను ఎక్కువ సమయం గడపాలని భావిస్తున్నాను" అని రాశారు. ఇన్నిరోజులు నాకు మద్దతుగా నిలిచి, ప్రోత్సహించిన, దయ చూపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ ప్రేమ, సందేశాలు నాకు ఎంతో విలువైనవి. నేను కొంతకాలం సోషల్ మీడియాకు దూరంగా ఉంటాను, కానీ ఏవైనా ముఖ్యమైన అప్‌డేట్స్ ఉంటే నా టీమ్ ఈ ఖాతా ద్వారా పంచుకుంటుంది. అందరూ సంతోషం, దయతో ఉండాలని కోరుకుంటున్నాను. త్వరలో కలుద్దాం అని పేర్కొన్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే ఫంకీతో అలరించిన ఈ భామ తెలుగులో నాని సరసన ది ప్యారడైజ్ చిత్రంలో నటిస్తుంది. ఇదే కాకుండా దర్శకుడు మరియప్పన్ చిన్న తెరకెక్కిస్తున్న తమిళ్ హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమెకు జోడీగా నటుడు, సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో టీఎం కార్తీక్, కుమార్ నటరాజన్, లొల్లు సభ మారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు.



# థియేటర్లలో హిట్.. ఓటీటీలోకి అర్జున్ 'బ్లాస్ట్'!

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా చాలా రోజుల తర్వాత సోలో హీరోగా నటించి థియేటర్లలో భారీ విజయం అందుకున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'బ్లాస్ట్'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం కేవలం పాజిటివ్ మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రూ.70 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు ఈ సూపర్ హిట్ చిత్రం థియేటర్లలో ఉండగానే ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. జూన్ 25 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఒరిజినల్ వెర్షన్ తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. తెలుగులో ఈ సినిమాను 'బ్లాస్ట్ జోన్' అనే టైటిల్‌తో విడుదల చేయబోతున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ ఈ సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. ఆయన మార్క్ బీజీఎం యాక్షన్ సీన్లను నెక్స్ట్ లెవెల్‌కు ఎలివేట్ చేసింది. అర్జున్ సర్జా, ప్రీతి ముకుందన్, అభిరామి, అర్జున్ చిదంబరం ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంతో సుభాష్ కె రాజ్ అనే సరికొత్త దర్శకుడు పరిశ్రమకు పరిచయమయ్యాడు. కథ విషయానికి వస్తే, రాజారామ్ అనే కరాటే మాస్టర్ కుటుంబం చుట్టూ కథ తిరుగుతుంది. రాజారామ్ పిల్లలకు కరాటే శిక్షణ ఇస్తూ, మెడికల్ షాప్ నడుపుతుంటాడు. అతని భార్య నీలవేణి కూడా ఒకప్పుడు కరాటే ఛాంపియనే. వీరి కూతురు నీల ఐటీ ఉద్యోగం చేస్తుంటుంది. రాజారామ్ చిన్నప్పటి నుంచే తన కూతురిని సమాజంలో అన్యాయం జరిగితే ఎదురించేలా ధైర్యంగా పెంచుతాడు. ఒకరోజు లోకల్ రౌడీ కృపాకర్ మెడికల్ షాప్‌లోకి వచ్చి గొడవ చేసి బలవంతంగా మందులు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాడు. తండ్రి నేర్పిన ధైర్యంతో నీల ఆ రౌడీని చితకబాదుతుంది. పోలీసులు అతన్ని జైల్లో పెడతారు. అయితే ఆ కృపాకర్ గ్యాంగ్‌కు వెనుక మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, హంతకుడైన అబ్రహం ఉంటాడు. ఈ గొడవ కారణంగా అబ్రహం గ్రూప్ నీల కుటుంబంపై పగ పెంచుకుని ఏం చేస్తారు అనేది ఈ సినిమా కథ.

# నటి రుక్మిణి వసంత్ డీప్‌ఫేక్ కేసు.. ముగ్గురు నిందితుల అరెస్ట్



కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఏఐ జనరేటెడ్ ఫొటోలు, వీడియోలను సృష్టించి సోషల్ మీడియాలో షేర్ చేశారనే ఆరోపణలపై బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఉపయోగించి 'కాంతార: చాప్టర్ 1' నటి మార్ఫ్ చేసిన విజువల్స్ క్రియేట్ చేశారని, ఆమె పరువుకు భంగం కలిగించే ఉద్దేశంతో వాటిని ఆన్‌లైన్‌లో షేర్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ సందర్భంగా మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న అధికారులు కేసుపై వివరమైన దర్యాప్తు ప్రారంభించారు. ఏఐ జనరేటెడ్ బికినీ ఫొటోలు వైరల్ అయిన తర్వాత నటి రుక్మిణి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వైరల్ అవుతున్న విజువల్స్ పూర్తిగా ఫేక్ అని, వాస్తవం కాదని స్పష్టం చేసిన ఆమె, టెక్నాలజీ దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అయితే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను చాకచాక్యంగా పట్టుకున్నారు. ఇక తాజాగా నిందితులను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, దర్యాప్తు కొనసాగుతున్నందున కస్టడీకి రిమాండ్ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మార్ఫ్ చేసిన కంటెంట్ క్రియేషన్, సర్క్యులేషన్‌లో మరికొందరు వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# నాగబంధం' కోసం ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది



"జీవితంలో ఎన్నో కలలు, ఎన్నో ఆలోచనలు ఉంటాయి. కానీ, ఒక గొప్ప విజన్‌ను ఆచరణలోకి తీసుకురావాలంటే దాన్ని నమ్మే నిర్మాత అవసరం. మా నిర్మాత కిషోర్‌గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. 'నాగబంధం' సినిమా కోసం ఆయన ఖర్చు చేసిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది" అని డైరెక్టర్ అభిషేక్ నామా తెలిపారు. విరాట్ కర్ణ హీరోగా, నభా నటేష్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'నాగబంధం--ది సీక్రెట్ ట్రెజర్'. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మించిన ఈ మూవీ జూలై 3న విడుదల కానుంది. శు క్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రదర్శకుడు అభిషేక్ నామా మాట్లాడుతూ-- "ఈ చిత్రంలో కనిపించే విజువల్ ఎఫెక్ట్స్ కూడా మన తెలుగు సాంకేతిక నిపుణులు రూపొందించినవే కావడం నాకు మరింత గర్వంగా ఉంది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా ప్రేక్షకులకు ఒక గ్రాండ్ థియేట్రికల్ అనుభూతిని అందిస్తుంది" అని పేర్కొన్నారు. విరాట్ కర్ణ మాట్లాడుతూ-- "మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న రహస్యాలు, చరిత్రను తర్వాతి తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుంది" అని చెప్పారు. "మన సనాతన ధర్మం, చారిత్రక అంశాలను అద్భుతంగా ఆవిష్కరించిన చిత్రం 'నాగబంధం'. ఇలాంటి ఎపిక్ కథలో భాగం కావడం నాకు ఆనందంగా ఉంది" అన్నారు నభా నటేష్. "మేమంతా అభిషేక్‌గారి విజన్‌ను నమ్మి ఈ ప్రయాణంలో భాగమయ్యాం" అని ఐశ్వర్యా మీనన్ పేర్కొన్నారు. కిషోర్ అన్నపురెడ్డి మాట్లాడుతూ-- "నాగబంధం' కోసం అందరూ ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆ మ్యాజిక్‌ను జూలై 3న ప్రేక్షకులు థియేటర్లలో చూస్తారు" అని తెలి?రు. "ఈ సినిమా మొత్తం ప్రయాణంలో దైవానుగ్రహం మాకు అండగా నిలిచింది. ఎన్ని సవాళ్లు వచ్చినా షూటింగ్ ఆగలేదు" అని నిషిత నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సంగీత దర్శకులు అబి--జునైద్, కెమెరామేన్ సౌందర్ రాజన్ మాట్లాడారు.

# సినిమాలకు గుడ్ బై చెప్పనున్న బిగ్ బాస్ బ్యూటీ.. త్వరలో అతనితో పెళ్లి?



త్వరలోనే బిగ్ బాస్ సీజన్ 10 మొదలుకానుంది. ఇప్పటికే 9 సీజన్స్ విజయవంతంగా పూర్తి చేసుకున్న బిగ్ బాస్ గేమ్ షో ఇప్పుడు సీజన్ 10కు సిద్ధం అయ్యింది. కాగా బిగ్ బాస్ ద్వారా ఇప్పటికే చాలా మంది గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా మంది బిగ్ బాస్ పుణ్యమాని క్రేజ్ తెచ్చుకున్నారు. అలాగే కొంతమందికి హీరోయిన్ ఛాన్స్ కు కూడా వచ్చాయి. అలాంటి వారిలో ఇప్పుడు మనం చెప్పుకోబోతున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. కానీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ అందుకోలేకపోయింది. దాంతో బిగ్ బాస్ గేమ్ షోలో ఛాన్స్ అందుకుంది. బిగ్ బాస్ లో తన నటనతో పాటు అందంతో ఆకట్టుకుంది. అలాగే క్రమంలో బిగ్ బాస్ హౌస్ లో తోటి కంటెస్టెంట్ తో లవ్ ట్రాక్ కూడా నడిపింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఈ అమ్మడు ఇప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పేసి పెళ్లి చేసుకోబోతుందని అంటున్నారు. ఆమె ఎవరో కాదు.. మోనాల్ గజ్జర్.. ఈ అందాల భామ చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ఎక్కువగా గ్లామర్ పాత్రలకే పరిమితమైనప్పటికీ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైందీ అందాల తార. సాధారణంగా సినిమా హీరోయిన్లుగా కొనసాగుతూ ఎవరూ బిగ్ బాస్ లాంటి రియాలిటీ షోలకు వెళ్లరు. కానీ మోనాల్ గజ్జర్ హీరోయిన్ గా కొనసాగుతుండగానే బిగ్ బాస్ తెలుగే సీజన్-4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. తన ఆట, మాట తీరుతో బిగ్ బాస్ ఆడియెన్స్ కు బాగా చేరువైంది. అలాగే తోటి కంటెస్టెంట్ తో ప్రేమాయణం నడిపింది. అయితే బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అందాల తారకు తెలుగులో అవకాశాలు కరువయ్యాయి. దీంతో తన సొంత రాష్ట్రం గుజరాత్ కు వెళ్లిపోయింది. ప్రస్తుతం అక్కడే సినిమాలు, టీవీ షోలు చేస్తూ బిజి బిజీగా ఉంటోంది. మోనాల్ సినిమాల విషయానికొస్తే సుడిగాడు సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత రెండు మూడు సినిమాలు చేసింది. 2014లో బ్రదర్ ఆఫ్ బొమ్మాళి అనే సినిమాలో నటిగా కనిపించింది మోనాల్. తర్వాత గ్యాప్ తీసుకొని మళ్లీ 2021లో అల్లుడు అదుర్స్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ తో సందడి చేసింది. ఆ తర్వాత తెలుగు తెరపై కనిపించలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ గుజరాతి సినిమాలు, వెబ్ సిరీస్ లు, టీవీ షోలతో బిజీగా ఉంటోంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు అఖిల్ తో బిగ్ బాస్ లో ప్రేమాయణం సాగించింది. బయకు వచ్చిన తర్వాత కూడా ఈ ఇద్దరూ కలిసి పలు షోల్లోనూ పాల్గొన్నారు. ఇక ఇప్పుడు ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని టాక్ వినిపిస్తుంది. మోనాల్ సినిమాలకు గుడ్ బై చెప్పేసి అఖిల్ పెళ్లి చేసుకొని సెటిల్ అవ్వనుందని టాక్ వినిపిస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314